




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 190 | వెల : 4 | గురువారం 26 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




### స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన

# అనిశ్చితి

- మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం





**హైదరాబాద్,జూన్25:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల

మిగతావి 2లో



### నేటి నుంచి నగరంలో

# బోనాల సందడి

- తొలి బోనం గోల్కొండతో ప్రారంభం
- నెలరోజుల పాటు బోనాల జాతర


**హైదరాబాద్,జూన్25:** నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి

మిగతావి 2లో

### తెలంగాణ రైజింగ్-2047కు

# ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ



**హైదరాబాద్,జూన్25:** తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిాలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చు కున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమిా, పెట్టుబడుల సాధన,

మిగతావి 2లో



# ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

- ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి

మిగతావి 2లో

### మెట్రో విస్తరణపై

# కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా..?
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ, జూన్ 25:** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మిగతావి 2లో



### బనకచర్లను చట్టపరంగా

# అడ్డుకుంటాం

- అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్25:** చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ నెల 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్‌స్టలెంట్‌గా వ్యహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్

మిగతావి 2లో

### బనకచర్ల గురించి మాట్లాడే

# అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



**సిద్ధిపేట,జూన్25:** బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని

మిగతావి 2లో

### సమాజం నుంచి డ్రగ్స్‌ను

# దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి
- యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,జూన్25:** డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నా రన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్

మిగతావి 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ భారత ప్రతినిధిని సంప్రది ంచాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ బెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ బెయిర్ తెలిపారు.

## ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

(మొదటి పేజీ తరువాయి)

అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు. చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణిం చారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకు శత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొంది పరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిప రిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామ న్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## బోనాల ఉత్సవాలకు 20కోట్లు విడుదల: మంత్రి పొన్నం

హైదరాబాద్,జూన్25: జంటనగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.20కోట్లు మంజూరు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని 2,783 ఆలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణ కోసం నిధులను చెక్కుల రూపంలో జారీ చేసిందన్నారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలోని గోల్కొండ బోనాలు జూన్ 29న జులై 1, 2 తేదీల్లో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జులై 13, 14 తేదీల్లో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం బోనాలు, జులై 20న లాల్ దర్వాజా బోనాలు.. జులై 23న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు, మిగిలిన దేవాలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని పేర్కొన్నారు.

## బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా చర్చించారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడి యాతో మాట్లాడారు. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్-ఎల్‌బీసీ పను లను పునరుద్ధరిస్తామని చెప్పారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగి ంచింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

# నేటి నుంచి నగరంలో బోనాల సందడి

(మొదటి పేజీ తరువాయి)

మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కాను న్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగు నున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొ ండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలు కానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్య ంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆది వారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

# సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నా రని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

హైదరాబాద్,జూన్25: ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్25: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.

## చంద్రబాబుకు రేవంత్ గోదావరి గిఫ్ట్ ప్యాక్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ దమ్ము ఏంటన్నది కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలుసునని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఅన్నారు. బుధవారం ఆమె అబిడ్స్ పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి పోస్ట్ కార్డ్ రాశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీలో చర్చకు రెడీ అన్నారు. తన కలలో కూడా కేసీఆర్ తెలంగాణకు నష్టం చేయరని, కేసీఆర్ దమ్ము ఎంతో కాంగ్రెస్ నేతలకు బాగా తెలుసునన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, కేసీఆర్ తెచ్చిన తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు.చంద్రబాబుకు గోదావరి గిఫ్ట్ ఇచ్చిన రేవంత్ఏపీ సీఎం చంద్రబాబును పిలిచి ప్రజాభవన్‌లో హైదరాబాద్ బిర్యానీ తినిపించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.గోదావరి నీటిని గిఫ్ట్ ప్యాకెట్ కట్టి రేవంత్ చంద్రబాబుకు ఇచ్చారన్నారు. కేసీఆర్ హయాంలో బనకచర్ల ఊసే లేదన్నారు. సీఎం హోదాలో కేసీఆర్ ఎక్కడా సంతకాలు పెట్టలేదన్నారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు చేస్తున్నారని తప్పుబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నమన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని, హైకోర్టు ఇచ్చిన సమయం లోపు గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే కాంగ్రెస్‌ను తెలంగాణ సమాజం క్షమించదని కవిత వ్యాఖ్యానించారు.

## త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలి.
### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలెక్టర్ రాహుల్‌రాజ్



**నిజాంపేట, జూన్ 25 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని నందిగామలో ఇందిరమ్మ ఇండ్లతోపాటు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 9 వేల వరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఇవ్వగా.. 2500 మంది ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ ఇచ్చారని తెలిపారు. త్వరగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని వారం రోజుల్లోపు వాటికి సంబంధించిన డబ్బు లబ్ధిదారులకు అందుతుందన్నారు .కొండపోచమ్మ సాగర్ కాల్వ పనులు ప్రారంభించుర్రి. .నందిగామ గ్రామానికి వచ్చిన కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను స్థానిక రైతు గెల్లు ఎంకయ్య కలిసి కొండపోచమ్మ సాగర్ కాల్వ పనులు ప్రారంభించుర్రి అని అడిగాడు. ఇద్దరు వ్యక్తుల భూ సమస్య వల్ల కొండ పోచమ్మ సాగర్ కాల్వ పనులు ఆగిపోయాయని.. ఈ సమస్య పరిష్కారమైతే దాదాపుగా మూడు చెరువులలోకి గోదావరి జలాలు వచ్చి 3 వేల ఎకరాల వరకు పంటలు పండుతాయని కలెక్టర్‌కు రైతు ఎంకయ్య వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీవో ప్రవీణ్, ఆర్ఐ ప్రీతి, పంచాయతీ కార్యదర్శిలు యాదవలక్ష్మి, ఆరిఫ్,నాయకులు వెంకటేశ్‌గౌడ్, అంజిరెడ్డి, లింగుస్వామి తదితరులు ఉన్నారు.

## వికలాంగ విద్యార్థుల కోసం
## 'సితారే జమీన్ పర్' ప్రత్యేక ప్రదర్శన



**ఉట్నూర్ :** ఐటీడీఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'వికాసం పాఠశాల'.. అంధులు, మౌనవికులు, చలన వికలాంగులు, ఆటిజం ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన పాఠశాల. ఈ పాఠశాల విద్యార్థులంతా ఒక హృద్యమైన, స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి శ్రీమతి ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో "సితారే జమీన్ పర్" ప్రేరణాత్మక చిత్రం ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ చిత్రం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల మనోభావాలను, సృజనాత్మకతను, వారి లోతైన ప్రపంచాన్ని స్పృశించే విధంగా రూపొందించబడిందిఈ చిత్రాన్ని వికాసం పాఠశాల విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ.. 'ఇలాంటి చిత్రాలు సమాజంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల పట్ల మరింత సహానుభూతి, అవగాహనను పెంపొందిస్తాయి. ఇది కేవలం వినోదాత్మక అనుభవం మాత్రమే కాకుండా.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది వంటి ప్రతీ ఒక్కరిలో మానవీయత, అవగాహన, పరస్పర సంభాషణకు దారితీసే మార్గంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొత్తం 539 మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల బాలురు, బాలికలు పాల్గొన్నారు. అదనంగా ఆదిలాబాద్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఐటీడీఏ ఉట్నూర్ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ప్రత్యేక అవసరాలు ల విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలియజేశారు.

## ప్రభుత్వ టీచర్లకు గుడ్‌న్యూస్.. 2 వేల మందికి లబ్ధి, త్వరలోనే



**హైదరాబాద్ :**తెలంగాణలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు శుభవార్త. గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు గా పదోన్నతులు కల్పించేంద ుకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ అధికాంులు పదోన్నతుల ప్రతిపాదనల దస్త్రాన్ని తాజాగా విద్యాశాఖ కార్యదర్శికి పంపారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే మొత్తం 2 వేల మందికి పైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కనున్నాయి.గతేడాది 1,500 మందికి పైగా స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో 750కి పైగా %+ఎవీ% పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మల్టీ జోన్-2 (హైదరాబాద్) లో వివిధ కారణాల వల్ల మిగిలిపోయినవి, పదవీ విరమణలతో ఏర్పడిన ఖాళీలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుతం ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేకపోవడంతో సీనియర్ స్కూల్ అసిస్టెంట్లకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. రెగ్యులర్ %+ఎవీ%లను నియమించాలంటే స్కూల్ అసిస్టెంట్లకు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు కల్పించాల్సి ఉంటుంది.

## మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి : తెలంగాణ హైకోర్టు ఆదేశం



**న్యూ ఢిల్లీ** రాష్ట్రంలో మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్నితెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అదేవిధంగా ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సహకారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ మేరకు జస్టిస్ టీ మాధవీ దేవి తీర్పును వెలువరించారు.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఇప్పటికైనా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పలువురు రిట్ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లపై గత సోమవారం విచారణ జరిపిన హైకోర్టు తీర్పును బుధవారానికి రిజర్వ్ చేసింది. ఇవాళ తీర్పు వెలువరిస్తూ మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది.సోమవారం విచారణ సందర్భంగా హైకోర్టు.. రాష్ట్ర ఎన్నికల సంఘం ఉదాసీన వైఖరిపై సీరియస్‌గా స్పందించింది. పంచాయతీల గడువు 2024 జనవరి 31 నాటికే ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదని ప్రశ్నించింది. కాగా, పంచాయతీ ఎన్నికల నిర్వహణలో జాప్యం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, ఆర్టికల్ 243%ఖ% లకు విరుద్ధమని పిటిషనర్‌లు తమ పిటిషన్‌లలో పేర్కొన్నారు.అయితే రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతున్నందున ఎన్నికల నిర్వహణకు తమకు మరికొంత సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరింది. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు తమకు అదనంగా మరో 60 రోజుల సమయం ఇవ్వాలని కోర్టుకు విన్నవించింది. అయితే పంచాయతీ ఎన్నికల గడువు ముగిసిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా నిర్వహించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని జస్టిస్ మాధవీ దేవి నిలదేశారు.

## అంగుష్టమాత్రుడితో.. అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా : నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంగుష్టమాత్రుడితో.. అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా..? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఎన్నికల రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజం. ఇద్దరే ఎంపీలు ఉన్న బీజేపీ నుండి ప్రధానమంత్రిగా మోడీ మూడో సారి అయ్యాడు. గెలిచే పార్టీలో చేరి సీఎం అయ్యారు.. రేపు మీరు ఆ పార్టీలో ఉంటారో, పోతారో తెలియదు. ప్రతి దానికి కేసీఆర్ రావాలని అనడం ఏంటి.. వీధి పోరాటం ఏమైనా చేస్తారా..? మీరు ప్రజలకు ఏం చేస్తారో..? ఏం ధీమా ఇస్తారో..? చెప్పాలి అని డిమాండ్ చేశారు.ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదు..? దేవాదుల ఎక్కడుందో తెలియదు.. మరి కేసీఆర్ వచ్చి మీకు ఏం చెప్పాలి. తెలంగాణ ప్రాజెక్టులు, కేంద్రం తీరుపై నిండు శాసనసభలో కేసీఆర్ సమూలంగా వివరించారు.. అప్పుడు నీవున్న పార్టీ సభ నుండి పారిపోయింది. మీరు లేవనెత్తే అంశాలకు శాసనసభలో ఉన్న కేటీఆర్, హరీష్ రావు లేదా గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డిలు సమాధానం ఇస్తారు.. వారు చెప్పే అంశాలకు ప్రజలు కన్విన్స్ అవుతారో లేదో చూద్దాం. మీరు ఎన్ని గంటలు మాట్లాడతారో.. దమ్ముంటే వీళ్లకు కూడా అంతే సమయం మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అని చెప్పారు.ఎస్ఎల్‌బీసీ కూలి ఎనిమిది మంది మరణించారు.. వారి శవాలను బయటకు తేలేకపోయారు అయినా మీకు సిగ్గు లేదు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే వాటిని బాగు చేయకుండా కాళేశ్వరం కూలేశ్వరం అని అంటారా ? కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం అని చెబితే రాష్ట్రంలో బడి పిల్లలకు కూడా అర్థం అయింది కానీ.. రేవంత్ రెడ్డికి అర్థం కాకుంటే మేము ఏం చేస్తాం..? తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత లేదు అని అనేకమార్లు చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశాడు.. మరి ఇప్పుడు ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి..? కేంద్రం ఎందుకు వివక్ష చూపుతుంది.. అకారం కోసం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతులు ఇస్తారా? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతి తప్ప అన్నీ ఉన్నాయి.. పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేవని కేంద్రం డీపీఆర్ వెనక్కు పంపింది.. మరి సీఎం ఏం చేస్తున్నాడు..? అని నిరంజన్ రెడ్డి నిలదీశారు.విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏ ప్రాజెక్టు కట్టినా అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనుమతి తీసుకోవాలని చెప్పింది.. కానీ అసలు సమావేశమే ఏర్పాటు చేయకుండా రూ.82 వేల కోట్లతో గోదావరి బనకచర్లకు అనుమతులు ఎందుకు? కేంద్రం ఆ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడం వెనక అసలు వ్యవహారం కేంద్రంలో చంద్రబాబు మద్దతు ఇవ్వడమే కారణం కాదా? బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం తిరస్కరించాలి.. దానికి ఎలాంటి అనుమతులు కేంద్రం ఇవ్వకూడదు. దానికి ఎలాంటి అనుమతులు వచ్చినా తెలంగాణకు శాశ్వత ప్రమాదం తప్పదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులను అడ్డుకోవాలి. కేసీఆర్ మీద, కాళేశ్వరం మీద మాట్లాడడం మానేసి బనకచర్ల అనుమతుల మీద కేంద్రంతో పోరాడాలి. ఒక్కసారైనా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని సీఎం, మంత్రులు పూర్తిగా పరిశీలించారా ? అసలు నీళ్లు ఎలా పారుతాయో వీరికి తెలుసా? అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతలలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.. కనీసం పది శాతం పనులు పూర్తి చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు.. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటూ ఎందుకు పూర్తి చేయడం లేదు. ఈ ప్రభుత్వం చివరిదశలో నీళ్లిచ్చి కేసీఆర్ పెండింగ్ పెడితే మేము పూర్తి చేశాం అని చెప్పుకునే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి చనిపోతే దినవారాలకు నీళ్లు లేవని శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు రికార్డులలో ఉన్నాయి.. ఆ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనే.. అప్పుడు రేవంత్ తెలుగుదేశం పార్టీలో ఉన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాంగ్రెస్ పార్టీ నీళ్లు ఇచ్చింది కేవలం 13 వేల ఎకరాలకే.. కేసీఆర్ హయాంలో దానిని 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీళ్లు ఇచ్చాం.. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.5789 కోట్లు ఖర్చయ్యాయి.. అందులో రూ.4 వేల కోట్లు కేసీఆర్ హయాంలోనే ఖర్చయ్యాయి. పైసలు ఖర్చు చేసిన ప్రతిసారీ కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ అభాండాలు మోపలేదు.. సీఎం స్థానంలో ఉంటూ నిత్యం కేసీఆర్‌ను ఆడిపోసుకోవడం శోచనీయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కేసీఆర్ తనను నిత్యం దూషించిన వారిని కూడా అక్కున చేర్చుకున్నారు.. అది నిజమైన నేతల లక్షణం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.ఇది దండగమారి ప్రభుత్వం. సంబరాలు చేయాలా ? వద్దా ? వారే నిర్ణయించుకోవాలి. 70 లక్షల మంది రైతులకు సచివాలయం సాక్షిగా రైతుభరోసా వేశామని చెప్పారు. ఇంతకు ముందు ఒకసారి అరకొర, రెండు సార్లు ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? వరి ధాన్యానికి రూ.500 బోనస్ అరకొరగా వేసి అందరికీ వేశామని భ్రమలు కల్పించినందుకు సంబరాలా? గతంలో కేసీఆర్ ప్రభుత్వం గుట్టలకు, రాళ్లకు రైతుబంధు ఇచ్చామని ప్రచారం చేశారు.. దాని మీద క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. ఆ తర్వాత మంత్రి తుమ్మల రూ.25 వేల కోట్లు అనర్హులకు అందాయని చెప్పారు%ళా% వాటన్నింటినీ సరి చేశాకే రైతుభరోసా ఇస్తామని కాలయాపన చేయడానికి చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 70 లక్షల మంది రైతులకే రైతుబంధు ఇచ్చింది.. మరి ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 70 లక్షల మంది రైతులకే రైతుభరోసా వేశారు.. ఇప్పుడు స్థానిక ఎన్నికల నేపథ్యంలో రైతుభరోసా వేశారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.రంగారెడ్డి జిల్లా రైతులు కూరగాయలు పండించకుంటే హైదరాబాద్ నగరంలో ప్రజలకు కూరగాయలు దొరకవని రేవంత్ రెడ్డి అన్నాడు%ళా% ఇప్పుడు అదే రంగారెడ్డి జిల్లా రైతులకు రైతుభరోసా ఎగ్గొట్టడంతో వారు ఆందోళన చేస్తున్నారు. స్థానిక ఎన్నికల తర్వాత కూడా రైతుభరోసా తప్పకుండా అమలు చేస్తామని, ఇది ఎన్నికల స్టంట్ కాదని సీఎం రేవంత్, మంత్రి తుమ్మల ప్రజలకు, రైతులకు స్పష్టం చేయాలి. ఎన్నికల తర్వాత ఈ పథకాన్ని ఎత్తేస్తారని మాకు విశ్వసనీయ సమాచారం ఉంది.. ఈ పథకాన్ని ఖచ్చితంగా కొనసాగిస్తామని చెప్పాలి. రైతుబంధు కేసీఆర్ గారి మానసపుత్రిక .. సంక్షోభంలో ఉన్న, విధ్వంసం అయిన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని, రైతుల జీవితాలను బాగు చేయాలన్న ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకువచ్చారు. రైతుబంధు పథకంతో తెలంగాణ గ్రామీణ ముఖచిత్రం మారిపోయింది అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలి: ఎంపీ డీకే అరుణ



**నల్లగొండ:** స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. ఇవాళ(బుధవారం) నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ.ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

## యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి : ఎస్పీ శరత్ చంద్ర పవార్





**నీలగిరి, జూన్ 25 :** డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యువత తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటు పడి వృథా చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని కోరారు.మత్తు పదార్థాల భారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనం అవుతోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు, సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్లే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందన్నారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే %చీణూూ% చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కు సమాచారం తెలుపాలన్నారు. అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకతపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేశ్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్ఐ సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామేశ్వరం వెళ్దామనుకుంటున్నారా..? గుడ్‌న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే

ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. వివిధ మార్గాల్లో ప్రస్తుతం నడుస్తున్న ప్రత్యేక రైళ్లను జులై వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంది. చర్లపల్లి-రామేశ్వరం, రామేశ్వరం-చర్లపల్లి, హైదరాబాద్-కొల్లం, కొల్లం-హైదరాబాద్ మార్గాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈ రైళ్లను పొడిగిస్తున్నట్లు చెప్పింది. చర్లపల్లి-రామేశ్వరం (07695) రైలు జులై 2వ తేదీ నుంచి 23 వరకు పొడిగించినట్లు పేర్కొంది. ఈ రైలు ప్రతి బుధవారం అందుబాటులో ఉంటుందని తెలిపింది. రామేశ్వరం -చర్లపల్లి (07696) రైలు ప్రతి శుక్రవారం జులై 4 నుంచి 26 వరకు ప్రతి శుక్రవారం రాకపోకలు సాగిస్తుందని చెప్పింది. హైదరాబాద్-కొల్లం (07193) రైలు జులై 5 నుంచి 26 వరకు ప్రతి శనివారం.. కొల్లం-హైదరాబాద్ (07194) రైలు జులై 7 నుంచి 28 వరకు ప్రతి సోమవారం నడుస్తుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది.చర్లపల్లి-రామేశ్వరం-చర్లపల్లి రైలు రెండు రూట్లలో నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కాట్పడి, తిరువణ్ణామలై, విల్లుపురం, తిరుప్పులియూర్, చిదంబరం, సిర్కాజి, మైలాదుతుర్రై, తిరువారుర్, తిరుతురైపుండి, మూతుపేట్, అదిరంపట్టినం, పట్టుకొట్టై, కారైకుడి, శివగంగ, మనమదుర్రై, రామనాథపురం స్టేషన్లలో ఆగుతుందని వివరించింది. ఇక హైదరాబాద్-కొల్లం-హైదరాబాద్ రైలు నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, కాట్పడి, జోలర్‌పేటై, సేలం, ఈ-రోడ్, తిరుప్పూర్, పోదనూర్, పాలక్కడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగనస్సేరి, మవేలికర, కాయకూలం, కరుణగప్పల్లి, శాస్తంకోట స్టేషన్లలో ఆగుతుందని చెప్పింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చేర్లపల్లి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**- ఉప్పల్ ఎమ్మెల్యే లిబండారి లక్ష్మారెడ్డి**

**కీసర మండల**
మేడ్చల్ జిల్లాకాప్రా మండల్ చర్లపల్లి కాలనీ లలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐ జి కాలనీ మరియు విద్యా మారుతి నగర్ లో పర్యటించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని ప్రత్యేక పూజలు

**శంకర్పల్లి** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కోడలు సుహాసిని స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొనిజేటి సుహాసిని మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వామివారి దయతో అందరూ బాగుండాలని ఆమె కోరుకున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు, సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ



ప్రధాన అర్చకులు సాయి శివ, దర్శన్ గౌడ్, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## అన్నదాతకు అండగా రైతు భరోసా నిధులు

**- మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..!**

**శంకర్పల్లి :**
తెలంగాణ రాష్ట్ర ,రైతాంగానికి రైతులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలుపుతూ ఈ గొప్ప విజయాన్ని ప్రజల ప్రభుత్వం,కేబినెట్ సభ్యుల సారథ్యంలో తీసుకున్న సామూహిక నిర్ణయ ఫలితంగా పొందగలిగామని చెప్తూ రైతులు, మహిళలు ,తెలంగాణ అమరులు, విద్యార్థులు,యువతీ యువకులు వీళ్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి అగ్ర ప్రాధాన్యతలని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ స్పష్టం చేస్తూ వ్యవసాయ రంగంలో నిజమైన మార్పు తీసుకొచ్చే పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలే చేపట్టాయని,మరే ఇతర



పార్టీలు ఈ స్థాయిలో రైతులను ఆదరించలేదని తెలుపుతూ రైతుల పట్ల ప్రేమతో,నిబద్ధతతో వ్యవహరించిన ఏకైక పార్టీ కాంగ్రెసేనని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పేర్కొన్నారు. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం భారత చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ఇది స్వర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేసారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు: పోట్ల నరసింహారావు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి మండలంలో నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పోట్ల. నరసింహారావు తెలిపారు. మండల వ్యవసాయాధికారి పోట్ల. నరసింహారావు ఈ సందర్భంగా పట్టణంలోని పలు విత్తన షాప్ లను తనిఖీ చేపట్టారు. విత్తన నిల్వలు బిల్లు, పుస్తకాలు, కొనుగోలు మరియు అమ్మకాల రసీదులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అనుమతి లేని ప్రత్తి విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. గరిష్ట ధర కంటే అధిక రేట్లకు అమ్మితే రైతులు మండల వ్యవసాయాధికారికి తెలియజేయాలని కోరారు . రైతులు తప్పని సరిగా షాపుల నుండి కొన్న విత్తనాలకు సంభందిచిన బిల్లులు తీసుకొని, భద్రపరచు కోవాలని చెప్పారు. విత్తన దుఖానాదారులు వారికి వొచ్చిన విత్తనాల కు సంభందించిన



సమాచారాన్ని ఎప్పటికప్పుడు మండల వ్యవసాయాధికారికి తెలియజేయలని తెలిపారు. ఎక్కడైనా అనధికారికంగా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే, రైతులు ఆ సమాచారాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారికి వెంటనే తెలియజేయాలని కోరారు. మండల వ్యవసాయాధికారి మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎల్లప్పుడూ అదుబాటులో ఉంటామని తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బెంద్రం తిరుపతి రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/ఇల్లంతకుంట, జూన్ 25**
ఇల్లంతకుంట మండల గాలిపెల్లి గ్రామంలో బట్టు చంద్రవ్వ ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 %ఎస్త్ర% బియ్యం అందించి, పొత్తూర్ గ్రామంలో రాగటి రాజు - వనజా గార్ల కూతురు అకస్మాత్తుగా చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 50 %ఎస్త్ర% బియ్యం అందించి, పొత్తూరు గ్రామంలో రాగటీ వెంకటేష్ - భావని గార్ల కుమారుడు ఆకస్మికంగా మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 %ఎస్త్ర% బియ్యం అందించి, పొత్తూరు గ్రామంలో రాగటి గంగా లచవ్వ మృతిచెందగా పరమర్శించి 50 %ఎస్త్ర% బియ్యం బస్తాలు ద్వారా సహాయాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సహాయాల ఈ సహాయ సేవాలలో ఫౌండేషన్ సేవా ప్రాతినిధులు కేశవేణి భూమేష్, బట్టు మల్లేశం, జంగాపెల్లి ఎల్లవ్వ, జంగాపెల్లి రాజయ్య, గొట్టెముక్కుల శేకర్, రొండ్ల కరుణాకర్ రెడ్డి, రాగటీ దుర్గయ్య, తంద్ర ఎల్లయ్య, జేరిపోతుల శంకరయ్య, రాగతి రమేష్, జేరిపోతుల అనిల్, రాగతి పర్షరములు, తాంద్ర నాగరాజ్, గంగోత్రి, అనిత, శాంకరవ్వ

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**- ఇండ్లు లేని పెదాలుండకూడదు**
**- తోటకూర వజ్రెష్ యాదవ్**

**కప్రా మండల :**
మేడ్చల్ నియోజకవర్గ కప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ విచ్చేసి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ తో,పాటు మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి



తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్దిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు




పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.

## చిరు వ్యాపారులపై మున్సిపల్ సిబ్బంది కన్నెర్రా

**పెద్ద పెద్ద నిర్మాణాలకు ఈ నిబంధనలు వర్తించావా?**
**ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేతలు**
**మేడ్చల్ టౌన్ ప్లానింగ్ విభాగం పై కిష్టాపూర్ ప్రజలు తీవ్ర ఆగ్రహం**

**మేడ్చల్:** మేడ్చల్ పట్టణంలో చేపట్టినటువంటి అక్రమ కట్టడాల పేరుతో మేడ్చల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేపడుతున్న అక్రమ కట్టడాల తొలగింపును మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే చిరు వ్యాపారులపై మేడ్చల్ మున్సిపల్ శాఖ జెసిబిల సాయంతో చిరు వ్యాపారుల షెడ్లను భారీ బందోబస్తు మధ్య బుధవారం తొలగించారు తొలగించే కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రాధాకృష్ణా రెడ్డి దగ్గర ఉండి మరి కూల్చివేయడంతో కిష్టాపూర్ ప్రజలు ఆగ్రహం వక్తం చేసారు పెద్ద పెద్ద వ్యాపారస్తులు నిర్మించుకుంటున్నటువంటి బిల్డింగులు కనిపించట్లేదా వాటి మీద ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని గ్రామస్తులు మున్సిపల్ అధికారులను ప్రశ్నించడం జరిగింది . మాకు ఎలాంటి



నోటీసులు ఇవ్వకుండానే మా షాప్ ముందు ఉన్నటువంటి షెడ్లని ఎలా తొలగిఇస్తారని మాకు ముందస్తు నోటీసులు ఇస్తే మా సామాను మేమే తీసుకునే వాళ్ళమని వాపోయారు మేము ఏమైనా నేరస్తులమా అంటూ కిష్టాపూర్ ప్రజలు మున్సిపల్ అధికారులని ప్రశ్నించడం జరిగింది . మేము ఏం తప్పు చేశామని భారీ బందోబస్తుల మధ్య మా షెడ్లను తొలగిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. బడా బాబులకు ఒక న్యాయం పేదవారికి ఒక న్యాయమా అంటూ చిరు వ్యాపారులు మున్సిపల్



శాఖ అధికారులను ప్రశ్నించారు. చిన్నపాటి వ్యాపారం చేసుకునే మాకు చాయ్, సమోసాలు అమ్ముకునే మాకు ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా మా యొక్క షాపులను మరియు మా యొక్క షెడ్లను తొలగిస్తారా అంటూ బిల్డర్ల వద్ద నుండి ముడుపులు ముట్టడంతో వారి జోలికి వెళ్లడం లేదు కానీ మాలాంటి చిరు వ్యాపారుల దగ్గర మాత్రం వీరికి బాధ్యత గుర్తొచ్చిందా అంటూ పలువురు వాపోయారు.

## శ్రీసిటీ చిన్మయా విద్యాలయంలో.. విద్యాహక్కు చట్టం నిబంధనలు ఉల్లంఘన

**శంకర్పల్లి:** పాఠశాలకు వెళ్లకనే.. మొదటి టర్న్ ఫీజు చెల్లించాలని హుకుం విద్యార్థుల టిసి లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశ్నించిన తల్లి తండ్రులపై నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు రోజుల తరబడి తిప్పుకుంటున్న పాఠశాల యాజమాన్యం అవస్థలు పడుతున్న విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులుశ్రీసిటీలోని చిన్మయా విద్యాలయం విద్యా హక్కు చట్టం నిబంధనలకు పాతరేస్తుంది. మా పాఠశాలలో మేము చెప్పిందే చట్టం.. మా నిబంధనలు విద్యార్థుల తల్లిదండ్రులు పాటించాల్సిందే అంటూ పాఠశాల ప్రిన్సిపాల్ హుకుం జారీ చేస్తుండడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది .చిన్మయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు పలువురు ఈ విద్యా సంవత్సరంలో మరో పాఠశాలకు మారడం




జరిగింది. అయితే అలా మారిన విద్యార్థులకు టీసీలను ఇవ్వకుండా ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.
ఈఏడాది పాఠశాలకు వెళ్లకున్నా మొదటి కంతు ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ హుకుం జారీ చేస్తుండడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. తమ పిల్లలు పాటశాలకు రాకనే ఫీజులు ఎందుకు చెల్లించాలనీ ప్రశ్నిస్తే.. వారిపై ప్రిన్సిపాల్ దురుసుగా మాట్లాడుతూ.. బయటకు వెళ్ళాలని చెప్పడం తల్లి తండ్రులను ఆగ్రహానికి గురిచేస్తోంది. దీనిపై మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం. మొక్కుబడిగా వారితో మాట్లాడుతూ చేతులు దులుపు కోవడం విమర్శలకు దారితీస్తుంది. కార్పొరేట్ పాఠశాలలు అంటే విద్యాశాఖ అధికారులకు ఎందుకు అంత ప్రేమ తెలియని పరిస్థితి. ప్రజాస్వామ్య దేశంలో నియంతలా వ్యవహరిస్తున్న చిన్మయా విద్యాలయం పై చర్యలు తీసుకోవడంలో వరదయ్యపాలెం మండల విద్యాశాఖ అధికారులు మీనమేషాలు లెక్కించడ0లో ఆంతర్యమేమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తూ వున్నారు.

## మిస్సింగ్, కిడ్నాప్ కేసు పెట్టిందని కన్న తల్లిని హత్య చేసిన కూతురు

**కుత్బుల్లాపూర్ :**
పదవ తరగతి లోనే ప్రేమలో పడింది ఓ అమ్మాయి. తన ప్రేమకు తల్లి అడ్డు వస్తుందని ప్రియుడుతో కలిసి కన్న తల్లిని హతమార్చింది. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో మంగళవారం చోటుచేసుకుంది. ఈ కేసును జీడిమెట్ల పోలీసులు 24 గంటల్లోనే చేదించారు. ఈ మేరకు బుధవారం బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ డిసిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో నివాసముండే అంజలి (39) తేజశ్రీ (16) ఇద్దరు తల్లి కూతుర్లు. తేజశ్రీ పదవ తరగతి చదువుతుంది. ఈ అమ్మాయికి నల్లగొండ కట్టంగూర్ ప్రాంతానికి చెందిన శివ(19) డీజే ఆపరేటర్ తో గత ఎనిమిది నెలల గతం ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం వారిద్దరి మధ్య గాడమైన ప్రేమగా మారింది. కొన్ని సందర్భాలలో తేజశ్రీ కోసం శివ హైదరాబాదులోని వాళ్ల ఇంటికి వచ్చాడు. అప్పుడు ఈ విషయం తల్లి అంజలికి తెలిసింది. అప్పుడు అంజలి కూతురు తేజశ్రీని చిన్నవయసులో ప్రేమ ఏంటమ్మా, ఇరుగుపొరుగు వాళ్ళు చూస్తే ఏమనుకుంటారు అని నచ్చ చెప్పింది. పెళ్లి వయసు వచ్చిన తర్వాత నేనే పెళ్లి చేస్తాను అని తేజశ్రీ కి చెప్పింది. ఇప్పుడు ఇవి మానుకోమని కూతురుతో అన్నది. తల్లి మాటలు పట్టించుకోని తేజశ్రీ శివతోనే ప్రేమ వ్యవహారం నడుపుతూ వచ్చింది. గత వారం క్రితం తేజశ్రీ తన సోదరి తో కలిసి ప్రియుడు ఉంటున్న కట్టంగూర్ వెళ్ళింది. దీంతో తల్లి అంజలి జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మిస్సింగ్, కిడ్నాప్




కేస్ పెట్టింది. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా అమ్మాయిని పట్టుకొని తల్లికి అప్పగించారు. కొన్నిసార్లు శివతో ప్రేమ వ్యవహారం వద్దు అంటూ తల్లి అంజలి తేజశ్రీని కొట్టింది. దీంతో తన ప్రేమకు తల్లి అంజలీనే కారణం అంటూ తల్లి పై కక్ష పెంచుకుంది. ఈ క్రమంలో ప్రియుడు శివ, అతని సోదరుడు యశ్వంత్ (16) తో కలిసి తల్లి అంజనేని చంపేందుకు స్కెచ్ వేసింది. ఇంట్లో తను మాత్రమే ఉన్న సమయంలో తన తల్లిని చంపడానికి ప్రియుడు శివ, అతని తమ్ముడు యశ్వంత్ ని ఇంటికి పిలిపించింది. తల్లి అంజలి ఇంట్లో పూజ చేసుకుంటుండగా చున్నీతో గొంతు నలిమి, సుత్తితో కొట్టారు. దీంతో అంజలి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. దీంతో మృతి చెందిందని భావించిన ప్రియుడి శివ, అతని సోదరుడు వెళ్లిపోయారు. వెంటనే అంజలి కాళ్లు చేతులు కదిలించడం గమనించిన కూతురు తేజశ్రీ మళ్లీ ఫోన్ చేసి శివ, అతని సోదరుడిని పిలిచింది. వెనక్కు వచ్చిన శివ అతని సోదరుడు, కూతురు అంజలి ముగ్గురు కలిసి ఇద్దరు గొంతుకు చున్నీని గట్టిగా బిగించగా ఒకరు తలపై సుత్తితో గట్టిగా కొట్టారు. దీంతో అంజలి అక్కడకక్కడే రక్తపు మడుగులో పడి మృతి చెందింది. అప్పుడే అక్కడకు వచ్చిన అంజలి చిన్న కూతురు రక్తపు మడుగులో ఉన్న తల్లిని చూసి అక్కను అడిగింది. తన తల్లికి ఏమైందని ప్రశ్నించింది. దీంతో తేజశ్రీ అమ్మ కుర్చీ నుండి పడిపోయి తలకు గాయం అయిందని తన స్నేహితుల ఇంటికి వెళ్లి పెద్దవాళ్ళను తీసుకురమ్మని సోదరికి చెప్పింది. అమ్మను హాస్పిటల్కు తీసుకెళ్దామని అక్కతో చెల్లి చెప్పింది. అక్క పట్టించుకోకపోవడంతో 100 నెంబర్ కు డయల్ చేసి జీడిమెట్ల సమాచారం ఇచ్చింది. ఈ మేరకు వెంటనే అక్కడకు చేరుకున్న జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు 24 గంటలు గడవకముందే నిందితులను పట్టుకున్నారు. వారిని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రేమ వ్యవహారంతో పాటు తల్లి పై ద్వేషం ఉందని, తన తల్లి తనను ఎప్పుడూ ప్రేమగా చూడలేదని, తన తల్లి తనను ఎప్పుడూ కొడుతూ, తిడుతూ ఉండేదని విచారణలో తేజశ్రీ వెల్లడించింది అన్నారు. కూతురి ప్రోత్సలంతోనే ఈ హత్య జరిగిందని డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించారు. తేజశ్రీ (16), యశ్వంత్ (16) లను జోనల్ హోమ్ కు, శివ (19) ను చర్లపల్లి జైలుకు తరలిస్తున్నట్లు డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కేసులో 24 గంటల్లోనే చేదించిన బాలనగర్ ఏసిపి, జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్, బృందాన్ని డిసిపి సురేష్ కుమార్ అభినందించారు.

## ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంలో కల్తీ నివారించా

**- టి.ఆర్.జి.యస్ రాష్ట్ర అధ్యక్షులు దీరావత్ రవి నాయక్ డిమాండ్**

**మిర్యాలగూడ 25 జూన్ ( న్యూస్ : 9 )**తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులు ద్వారా పేదలకు ఉచిత పంపిణి చేస్తున్న సన్న బియ్యంలో కల్తీ జరుగుతుందని రవినాయక్ విమర్శిస్తూ బుధవారం స్థానిక మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సరానికి 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ షాపులద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని ప్రగల్బాలు పలికే ప్రభుత్వ పెద్దలు పథకం ఆరంభంలో గొప్పలు చెప్పుకున్నారు కానీ నేడు సన్న బియ్యం పథకం ద్వారా అందిస్తున్న బియ్యంలో నాణ్యత లోపించిందని తీవ్రంగా విమర్శిస్తూ పేదలకు కల్తీ బియ్యం ఇవ్వడంతో అ బియ్యం



తినడానికి అనుకూలముగా లేనటువంటి పరిస్థితి నెలకొన్నదని అలాగే సన్న బియ్యంలో పురుగులు రావడం,అన్నం సరిగా లేకపోవడం జరుగుతుందని తెలియజేస్తూ ఈ పరిస్థితిలో పేద ప్రజలు బహిరంగ మార్కెట్ లో అధిక ధరలకు బియ్యం కొనుగోలు చేసి తినవలసిన పరిస్థితి ఏర్పడుతుందని,సన్నబియ్యం పథకంలో ఈ అవినీతి కారణంగా నాణ్యమైన బియ్యం ప్రజలకు అందడం లేదని తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి నాణ్యమైన బియ్యం పేదలకు అందజేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా సివిల్ సప్లై కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలియజేస్తూ సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టి.ఆర్.జి.ఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనవత్ శ్రీను నాయక్, జిల్లా నాయకులు చిట్టి బాబు, నాగునాయక్,రవీందర్,అనిల్ నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# గుప్తనిధుల కోసం ఆంజనేయ స్వామి ఆలయంలో తవ్వకాలు



**అలంపూర్, జూన్ 25 :** మానవపాడు మండల పరిధిలో పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. మనోపాడు, చెన్నుపాడు గ్రామాల మధ్య పంట పొలాల్లో రోడ్డు పక్కన ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. బుధవారం అమావాస్య కావడంతో భక్తులు ఆలయంలో పూజ నిర్వహించడానికి వెళ్లగా అక్కడ పరిస్థితిని గమనించి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని పోలీసులకు చేరవేశారు. మానవ-పాడు ఏఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. గర్భాలయం పక్క భాగం నుండి దుండగులు తవ్వకాలు చేపట్టినట్టు గుర్తించారు. అయితే గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసం పూర్తిగా ఉన్నట్లు గుర్తించారు. దుండగులు చేతకాక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయినట్లు గమనించారు. ఆలయంలో ఎటువంటి వస్తువులు గానీ విగ్రహాలు గానీ ధ్వంసం కాలేదని భక్తులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అతి పురాతన ఆలయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పురాతన ఆలయాలను కాపాడుకొని భావితరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉంది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఆగదు..
# రిలే నిరాహార దీక్షలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**కొల్లాపూర్, జూన్ 25 :** కొల్లాపూర్ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ పరిపూర్ణం రామచందర్, జలకం మద్దిలేటి, సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య, సీపీ నాయుడు, రమణలు అన్నారు. కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ ప్రొసీడింగ్ కూడా వచ్చిందన్నారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

**కలెక్టర్‌తో మాట్లాడి ప్రొసీడింగ్స్ కూడా ..**

దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేత శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ రోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్‌తో మాట్లాడి ప్రొసీడింగ్స్ కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. బీజేపీ టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు మాట్లాడుతూ.. బీజేపీ పట్టణ శాఖ నుంచి జర్నలిస్టులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మా పార్టీ తరుపు నుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ రోజు ప్రజాస్వామ్యంలో పత్రిక




రంగం అన్నది నాలుగో స్తంభం.. ఎక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్నా అది కేవలం ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్లు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సామాజిక సేవలో ముందున్నటువంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మం డలం తరపునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ నాయకులు రాజేష్ , మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాలెం సుధాకర్ నాయుడు, సీనియర్ నాయకులు సుధాకర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు తమటం సాయి కృష్ణగౌడ్, ఏబీవీపీ నాయకులు భరత్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు బరిగెల సత్యనారాయణ పాల్గొన్నారు.

# హరితహారం చెట్లను నరికిన మంత్రి సమీప బంధువు



**చంద్రుగొండ, జూన్ 25 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో గల గంటల వీరయ్య కుంటను జెసిబి సహాయంతో ఆక్రమి ంచేందుకు రాష్ట్ర మంత్రి సమీప బంధువు ప్రయత్నిం చాడు. అందులో భాగంగా బుధవారం చెరువు కట్టపై ఉన్న హరితహారం చెట్లను జెసిబితో తవ్వి రంపాలతో ముక్కలు ముక్కలుగా కత్తిరించి పక్కకు పడేశాడు. చెరువు కట్టను తన పక్క పొలంలో కలిసేలా తవ్వకం పనులు చేపట్టాడు. గ్రామస్తులు అటుగా రావడంతో జెసిబిని తీసుకొని మరో పక్కన ఉన్న పెద్దపెద్ద చెట్లను తవ్వించేశాడు. ఈ ఆక్రమణ పట్టపగలు జరగుతున్న మండల అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవటం పట్ల పలు అనుమానాలు గ్రామస్తుల్లో వ్యక్తం అవుతున్నా యి. మంత్రి బంధువు కావడం వల్ల హరితహారం చెట్లను నరకటం, అనుమతులు లేకుండా ఇతర చెట్లను సైతం నిబంధనకు విరుద్ధంగా నరికి వేయటం చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా చెరువు కట్టను తవ్వడంపై ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి పాల్పడ్డ వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు

# ఫ్రెండ్స్‌ను కలుస్తానంటూ వెళ్లిన యువతి.. ఓయో లాడ్జ్‌లో

**హైదరాబాద్, జూన్ 25:** నగరంలోని రాయదుర్గంలో ఓ యువతి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఓయో హొటల్లో యువతి సూసైడ్ చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతురాలు అనూష (26)గా గుర్తించారు. హొటల్ సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. నల్లగండ్లలో నివాసం ఉంటున్న అనూష బ్యూటీషియన్‌గా పనిచేస్తున్నారు. అనూషకు పెళ్లి జరిగినప్పటికీ భర్తతో విభేదాలు తలెత్తాయి. దీంతో భర్త నుంచి విడిపోయిన యువతి.. తల్లిదండ్రుల వద్దనే ఉంటోంది. వారిని చూసుకుంటూ బ్యూటీషియన్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈనెల 22న సాయంత్రం ఆరు గంటల సమయంలో స్నేహితుల వద్దకు వెళ్తున్నట్లు యువతి తల్లిదండ్రులకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. అయితే రాత్రి గడిచినప్పటికీ అనూష ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆమెకు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో యువతి కోసం గాలించడం మొదలుపెట్టారు. బంధువులను ఫోన్ చేసి అనూష గురించి ఆరా



తీశారు. అయితే ఎవరూ రాలేదని చెప్పడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారుఅయితే రాయదుర్గంలోని క్యాబిన్ ఓయో లాడ్జ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది అనూష. ఈ విషయాన్ని ఓయో లాడ్జ్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా... వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే అనూష ఎందుకు సూసైడ్ చేసుకుందనే విషయం తెలియాల్సి ఉంది. యువతి మృతి విషయంపై తల్లిదండ్రులకు సమాచారం అందించారు పోలీసులు. కానీ యువతి ఆత్మహత్యపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అసలు యువతి లాడ్జ్‌కు ఎందుకు వచ్చింది.. యువతితో పాటు ఎవరైనా వచ్చారా.. ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి.. యువతిది ఆత్మహత్యా లేక హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా స్నేహితులను కలుస్తానంటూ ఇంట్లో నుంచి వెళ్లిన తమ బిడ్డ ఇలా విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు

# పెరుగుతున్న నెట్‌మీటర్లు.. సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు ఆసక్తి

**హైదరాబాద్ సిటీ:** గ్రేటర్‌లో సౌరవిద్యుత్ వినియోగిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. పెద్దసంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్న గేటెడ్ కమ్యూనిటీలు, బహుళ అంతస్తు భవనాలపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అక్కడి ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్(%వీవీతీశీ, ఘఅస్త్రు =వంఎం, వీవంఎఫ్లుశ్రీ%) జోన్ల పరిధిలోని 10 సర్కిళ్లలో గత ఆరు నెలల్లో 2,042 నెట్‌మీటర్లను దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ జారీ చేసింది. గ్రేటర్ పరిధిలో మొత్తం 9 వేలకు పైగా నెట్‌మీటర్లు ఉండగా, హబ్సిగూడ సర్కిల్‌లో అత్యధికంగా 1756, సరూర్‌నగర్ సర్కిల్‌లో 1490 నెట్‌మీటర్లు ఉన్నాయి. ఒక్కసారి పెట్టుబడితో 20 ఏళ్ల వరకు ఇంటికి సరిపడా విద్యుత్ వినియోగంతో పాటు, మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి ఆదాయం పొందే అవకాశాలు ఉండడంపై దీనికి ఆదరణ పెరుగుతోంది. ఏర్పాటు చేసుకుంటున్న వారిలో 80శాతం 3-5



కిలో వాట్ల సామర్థ్యం తో రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకుంటున్నారు. నెట్‌మీటర్ల ఏర్పాటు ఇలా..గృహాలు, భవనాల పై భాగంలో సోలార్ ప్యానళ్లు ఏర్పాటుచేసి అక్కడ నుంచి నెట్‌మీటర్‌కు కనెక్షన్ ఇస్తారు. సోలార్ ప్యానళ్ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఇళ్లలో వాడుకున్న తర్వాత మిగిలినది (యూనిట్ల రూపంలో) నెట్‌మీటర్‌తో గ్రిడ్‌కు పంపిస్తారు .గ్రిడ్‌కు పంపించిన యూనిట్ల లెక్క నెట్‌మీటర్‌లో నమోదవుతోంది. గృహాల్లో వినియోగించిన యూనిట్ల కంటే సౌర విద్యుత్ అధికంగా ఉత్పత్తి అయితే 6 నెలలకు ఒకసారి విద్యుత్ బిల్లుల్లో ఆ మొత్తాన్ని సర్దుబాటు చేస్తారు. ఉదాహరణకు ఒక ఇంట్లో 400 యూనిట్ల విద్యుత్ వాడుకుంటే అందులో 2000 యూనిట్లు సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఉత్పత్తి అయితే మరో 200 యూనిట్లకే కరెంటు బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. 4-5 ఏళ్ళలో సోలార్ రూఫ్‌టాపకు పెట్టిన పెట్టుబడి మొత్తం విద్యుత్ బిల్లుల రూపంలో వసూలయితే మరో 15 ఏళ్లపాటు వచ్చేది అదనపు ఆదాయమని సోలార్ ప్రతినిధులు చెబుతున్నారు.

# కంపసాగర్ కేవీకే అభివృద్ధిలో శ్రీనివాస్ కృషి అభినందనీయం : డాక్టర్ ఎన్.లింగయ్య



**త్రిపురారం, జూన్ 25 :** కృషి విజ్ఞాన కేంద్రం అభివృ ద్ధిలో శ్రీనివాస్ కృషి అభినందనీ యమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.లింగయ్య అన్నారు. బుధవారం త్రిపురారం మండలంలోని కంపసాగర్ కేవీకేలో గత మూడు సంవత్స రాలుగా విధులు నిర్వహించి పదోన్నతిపై హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్‌రావు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు సంవత్సరాల నుంచి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కేవీకే సేవలు అందించడానికి శ్రీనివాస్‌రావు ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. కొత్త వంగడాలను పరిచయం చేస్తూనే కేవీకే రైతులకు అందించాల్సిన సేవలను అన్ని మండలాల్లో వ్యాప్తి చేయడమే కాకుండా, నికర ఆదాయాన్ని పెంచిన ఘనత శ్రీనివాస్‌రావుకు దక్కుతుందన్నారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పించడంతో పాటు కేవీకేలో ఏర్పాటు చేసి నిరూపించిన ఘనత శ్రీనివాస్‌దే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, హిమబిందుతో పాటు జూనియర్ శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**గోల్నాక, :** అంబర్ పేట నియోజకవర్గ పరిధిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆదేశించారు. బుధవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో అంబర్‌పేట సర్కిల్ పౌరసరఫరాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల రేషన్ కార్డుల పంపిణీలో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. గత మార్చి నెలలో కార్డులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటికీ పురోగతి లేదన్నారు. అర్హత ఉన్నా కార్డులు పొందలేకపోతున్నామని అనేక మంది లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలకు, ఇతర అవసరాలకు కూడా ముఖ్యమైన గుర్తింపుగా ఉపయోపడే రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేయాలన్నారు. ఈ విషయంలో మరింత



శ్రద్ధ వహించి, పారదర్శకత, సమర్థతతో కొత్త కార్డులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీలో జరుగుతున్న ఆలస్యం పేదలపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు వీలైనంత త్వరగా కొత్త కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అంబర్ పేట సర్కిల్ అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి దీప్తితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ మాలోతు సంజయ్

**త్రిపురారం, జూన్ 25 :** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని త్రిపురారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్యుడు మాలోతు సంజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆయన మాట్లాడుతూ.. జూలై నెలలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవడం, శుభ్రపరచిన గోరువెచ్చని నీటిని తాగడం మంచిదన్నారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా అంతా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నీటి గుంటలను గుర్తించి పూడ్చివేయడంతో పాటు మురుగుకాల్వల నీటిని గ్రామాల చివరికి వెళ్లే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్నారని, ఎలాంటి ఆరోగ్య సమస్యలనైనా ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అన్ని రకాల మందులు పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జయ్



# వాగ్దానాలను అమలు చేయకుండా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం : లింగాల కమల్‌రాజు

**మధిర, జూన్ 25 :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. బుధవారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో గురుజాల హనుమంతరావు నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి రైతులను, పేదలను, మహిళలను మాయ మాటలతో మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ మోసపూరిత మాటలతో ఇబ్బందులు పెడుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం రాజీవ్ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టి, ఏ ఒక్కరికి పథకాన్ని మంజూరు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ముడిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు కూడా 45 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని చెప్పి రూ.12 వేలకే కుదించినట్లు చెప్పారు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అందాల్సిన రైతు భరోసాను రెండు సీజన్లకు ఎగ్గొట్టిందని, ఒకసారి కేవలం మూడున్నర ఎకరాల రైతులకు మాత్రమే రైతు భరోసా చెల్లించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుంట భూమి ఉండి రైతు మృతి చెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షలు బీమా చెల్లించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో



ఎంతమంది చనిపోయినా బీమా చెల్లించడానికి కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను తోడ్పాటు అందించామని సంబురాలు చేసుకుంటున్నారా%ొ% లేక మోసాలు చేశామని సంబురాలు చేసుకుంటున్నారా అన్న విషయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు మంకెన రమేశ్, మాజీ ఎంపీపీ మునుగోడు రత్నాకర్, గురజాల హనుమంతరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి సత్యనారాయణ, గురుజాల కృష్ణయ్య, పువ్వాల వెంకటేశ్వర్లు, ఎండపల్లి జనార్దన్ రావు, తాతా ప్రసాద్, కొల్లి బాబురావు, సామినేని అప్పారావు, బొగ్గరపు రాంబాబు, రాచబంటి రమేశ్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily


# ఉప్పల్ నియోజకవర్గంలో కాలనీల

## సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చర్లపల్లి, జూన్ 25 :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరాగృహకల్ప కాలనీ, విద్యమారుతినగర్ కాలనీలో నాయకులు, కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఐజీ కాలనీ, విద్యమారుతినగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, డివిజన్‌లలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, గిరిబాబు, పద్మారెడ్డి, బాబు, రెడ్డినాయక్, మధులతోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఉప్పల్, ఉప్పల్ టిఎక్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతున్న ఉప్పల్ డివిజన్ భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ చారి తండ్రి నాగభూషణంని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# అభినందన్ వర్ధమాన్‌ను బంధించిన పాక్ అధికారి ఉగ్రవాద కాల్పుల్లో మృతి



**బాలాకోట్** దాడుల సమయంలో అప్పటి భారత వయుసేన వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాఎను అదుపులోకి తీసుకున్న పాక్ అధికారి మేజర్ మోయిజ్ అబ్బాస్ షా తాజాగా మరణించారు. పాక్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయాడు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలో బుధవారం తెహ్రీక్–ఇ–తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులతో జరిగిన తీవ్రస్థాయి ఘర్షణలో మేజర్ అబ్బాస్ షా మరణించారు. పాకిస్థాన్ సైన్యంలోని ఎలైట్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ (ఎస్ఎస్‌జీ)లో అబ్బాస్ షా విధులు నిర్వర్తిస్తున్నారు. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా ఆయన బృందం కూంబింగ్ నిర్వహిస్తుండగా టీటీపీ ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు పాక్ సైన్యం ప్రకటించింది. పాకిస్థాన్‌లోని దక్షిణ వజీరిస్థాన్ జిల్లాలో నిఘా ఆధారిత ఆపరేషన్ (ఐబిఓ)లో భద్రతా దళాలు 11 మంది ఉగ్రవాదులను హతమార్చగా, ఇద్దరు భద్రతా సిబ్బంది అమరులయ్యారని పాక్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. 2019 ఫిబ్రవరిలో జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్ల కాన్వాయ్‌పై ఉగ్రవాదులు బాంబు దాడి చేశారు. ఈ ఘటనలో పదుల సంఖ్యలో జవాన్లు అమరులుకాగా, పలువురు గాయపడ్డారు. దీనికి ప్రతీకారంగా ఫిబ్రవరి 27న భారత వాయుసేన మెరుపు దాడులు చేసింది. బాలకోట్ లోని జైషే మహ్మద్ ఉగ్రవాద శిక్షణ శిబిరాలను బాంబులతో పేల్చివేసింది. ఈ ఘటనలో వందల సంఖ్యలో ఉగ్రవాదులు మరణించారు. భారత వాయుసేన సర్జికల్ స్ట్రైక్స్‌ను అడ్డుకునేందుకు అత్యాధుక ఎఫ్–16 ఫైటర్ జెట్స్‌ను పాకిస్థాన్ రంగంలోకి దించింది. మిగ్–21 యుద్ధ విమానాన్ని నడుపుతున్న వింగ్ కమాండర్ అభిన ంధన్, పాక్‌కు చెందిన ఒక ఎఫ్–16ను కూల్చివేశారు. ఈ సంద ర్భంగా కూలిపోతున్న మిగ్–21 నుంచి సురక్షితంగా బయట పడ్డారు. అయితే పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దిగిన ఆయనను పాక్ ఆర్మీ నిర్బంధించింది. ఈ ఘటన అనంతరం అభినందన్‌ను భారత ప్రభుత్వం 'శౌర్యచక్ర'తో సత్కరించిన విషయం తెలిసిందే. అంతేకాదు, వాయుసేనలో వింగ్ కమాండర్‌గా పనిచేస్తున్న అభినందన్‌ను గ్రూప్ కెప్టెన్‌గా ప్రమోట్ చేశారు. ఇది సైనిక దళంలో కర్నల్ ర్యాంక్‌కు సమానం.

# సర్వేయర్ హత్య కేసు.. ఇంకా చిక్కని ప్రధాన నిందితుడు..



**సమహబూబ్‌నగర్** ర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు లో ప్రధాన నిందితుడు తిరుమలరావు ఇంకా పోలీసులకు దొరకలేదు. అతని కోసం మూడు పోలీస్ బృందాలు గాలిస్తున్నాయి. తిరుమలరావు కుటుంబ సభ్యులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో తేజేశ్వర్ భార్య ఐశ్వర్యఅత్త సుజాత ఇద్దరు సుపారి హంతకులు, కారు డ్రైవర్, ఓనర్ మరో ఇద్దరు ఉన్నట్లు సమాచారం. అయితే పోలీసులు అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. కాగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.. తేజేశ్వర్ హత్య కన్నా ముందు బ్యాంక్ మేనేజర్ తిరుమలరావు తన భార్యను హతమార్చేందుకు ప్లాన్ వేశాడు. భార్యను హత్య చేసి ప్రియురాలు ఐశ్వర్యతో లద్దాఖ్ వెళ్లి, అక్కడే సహజీవనం చేసేందుకు స్కెచ్ వేసినట్లు సమాచారం. దీని కోసం పలు కారణాల పేరిట బ్యాంకు నుంచి రూ. 20 లక్షల లోన్ కూడా తీసుకున్నాడు. ప్రియురాలిపై ఉన్న ఇష్టంతో పాటు తన భార్యకు సంతానం కలగకపోవడంతో తిరుమలరావు ఆమెను చంపేయాలని ప్లాన్ వేసినట్లు తెలిసింది. అయితే ముందు నుంచి వీరిద్దరి సంబంధం గురించి తెలిసిన తిరుమలరావు భార్య జాగ్రత్త పడడంతో హత్య ప్రణాళిక తేజేశ్వర్ వైపు మళ్లింది. ప్లాన్ వివరాలను తిరుమలరావు ఐశ్వరకు తెలియజేయడంతో ఆమె అందుకు సరే అన్నట్లు సమాచారం. తేజేశ్వర్ హత్య తర్వాత సుపారీ గ్యాంగ్ సభ్యులు నాగేష్, పరశురాం, పరమేశ్వర్‌లకు తిరుమలరావు రూ. 2 లక్షలు ఇచ్చినట్లు తెలియవచ్చింది. అయితే హత్య విషయం బయటకు రావడంతో మిగతా రూ.18 లక్షలను అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. మరో కొత్త విషయం వెలుగులోకి...ఐశ్వర్య, అమె తల్లి సుజాతకు తిరుమలరావుతో ఉన్న సాన్నిహిత్యాన్ని ఐశ్వర్య అన్న నవీన్ జీర్ణించుకోలేకపోయాడని, ఈ అక్రమ వ్యవహారంపై పలుమార్లు చెల్లిని మందలించినట్లు మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. అయితే ఈ క్రమంలో నవీన్ రెండు నెలల క్రితం ఇంట్లో జారిపడి మృతిచెందాడు. అప్పట్లో సాధారణంగా మృతిగానే అందరూ భావించారు. అయితే తేజేశ్వర్ హత్య ఉదంతం నేపథ్యంలో ఇప్పుడు నవీన్ మృతిపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# దివ్యాంగుడ్ని చంపిన దంపతులు

## సిమెంట్‌తో నింపిన ట్రంక్‌పెట్టెలో మృతదేహం



**రాయ్‌పూర్:** ఒక దివ్యాంగుడ్ని భార్యాభర్తలు హత్య చేశారు. అతడి మృతదేహాన్ని ట్రంక్‌పెట్టెలో ఉంచి సిమెంట్‌తో నింపారు. ఆ తర్వాత ఒక చోట దానిని పడేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న దంపతులను అరెస్ట్ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 45 ఏళ్ల కిషోర్ పైక్రా దివ్యాంగుడు. శారీరక వైకల్యం ఉన్న అతడి బాగోగులను భార్యాభర్తలైన అంకిత్ ఉపాధ్యాయ్, శివానీ శర్మ చూస్తున్నారు. కిషోర్‌కు చెందిన భూమిని రూ.50 లక్షలకు వారు అమ్మారు. అయితే భూమి రూ.30 లక్షలకే అమ్ముడుపోయినట్లు అతడికి చెప్పారు. కాగా, తన భూమి రూ.50 లక్షలకు అమ్ముడైనట్లు కిషోర్ తెలుసుకున్నాడు. మిగతా రూ.20 లక్షలు ఇవ్వాలని అంకిత్, శివానీని డిమాండ్ చేశాడు. ఈ నేపథ్యంలో ఆ దంపతులు అతడ్ని హత్య చేశారు. కిషోర్ మృతదేహాన్ని ట్రంక్‌పెట్టెలో ఉంచి సిమెంట్‌తో నింపారు. జూన్ 16న ఒక కాలనీలో అద్దె ఇంటిని ఆ భార్యాభర్తలు పరిశీలించారు. మరునాడు మూడో అంతస్తులోని ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నారు. మరోవైపు జూన్ 23న దంపతులైన అంకిత్, శివానీ బరువైన ఇనుప ట్రంక్‌పెట్టెను లిఫ్ట్‌లో కిందకు తరలించారు. సమీపంలోని నిర్జన ప్రదేశానికి వాహనంలో తీసుకెళ్లి పడేశారు. దీనిని గమనించిన స్థానికుడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ట్రాంక్‌పెట్టెను తెరిచిచూశారు. ఒక వ్యక్తి మృతదేహాన్ని అందులో ఉంచి సిమెంట్‌తో నింపినట్లు గమనించి షాకయ్యారు. కాగా, మిస్సింగ్ కేసు నమోదైన దివ్యాంగుడు కిషోర్ పైక్రాను మృతుడిగా పోలీసులు గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా అంకిత్, శివానీని నిందితులుగా నిర్ధారించారు. గోల్‌బజార్‌లోని ఒక షాపులో 'హబ్బా భాయ్' అని గుర్తున్న ట్రంక్ పెట్టెను వారు కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. అదృశ్యమైన ఆ దంపతులు ఢిల్లీలో ఉన్నట్లు పోలీసులు కనిపెట్టి అక్కడకు వెళ్లారు. జూన్ 24న ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో అంకిత్, శివానీని అరెస్ట్ చేసి ఛత్తీస్‌గఢ్‌కు తరలించారు. ఆస్తి అమ్మకం వివాదం నేపథ్యంలో జరిగిన ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ముంబై మెట్రో కోచ్‌లో పొగలు.. ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి



**ముంబై:** మెట్రో కోచ్‌లోకి దట్టమైన పొగ రావడంతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఊపిరాడక దగ్గుతో విలవిల్లాడారు. ముఖాలకు అందుబాటులో ఉన్న క్లాత్‌లు, మాస్క్‌లు అడ్డుపెట్టుకున్నారు. ఏం జరుగుతోందో తెలియని అయోమయం, గందరగోళం చెలరేగింది. ముంబై బోరివలి ఏరియాలోని దేవిపద మెట్రో స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ఒక ప్రైవేటు బస్సు మంటల్లో చిక్కుకోవడం, అదే సమయంలో దేవిపద మెట్రో స్టేషన్‌లో రైలు ఆగడంతో పొగలు ఒక్కసారిగా కోచ్‌లోకి ప్రవేశించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. సంఘటన వివరాల ప్రకారం, దేవిపద మెట్రో స్టేషన్‌కు పక్కనే ఆపి ఉన్న ఖాళీ బస్సు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. దీంతో మెట్రో సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను చల్లార్చడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, మెట్రో స్టేషన్ కిందనున్న రోడ్డుపై బస్సు పార్కింగ్ చేసి ఉండటంతో దట్టమైన పొగలు వెలువడ్డాయి. అదే సమయంలో మెట్రో రైలు ఆగడం, తలుపులు తెరుచుకోవడంతో ఒక్కసారిగా పొగలు కోచ్‌లోకి ప్రవేశించాయి. యోగేష్ నామ్‌జోషి అనే ప్రయాణికుడు ఇందుకు సంబంధించిన 50 సెకన్ల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు వీడియోను ట్యాగ్ చేశాడు. ముంబై మెట్రో స్పందనఈ ఘటనపై మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ విచారం వ్యక్తం చేసింది. రైలులో అగ్నిప్రమాదం కానీ, ప్రమాదం కానీ జరగలేదని తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.

# సీఎం చంద్రబాబుపై బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ ప్రశంసలు




**అమరావతి, జూన్ 25:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకుడని బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ సారథ్యంలోని ప్రతినిధి బృందం ప్రశంసించింది. రాజధాని అమరావతి అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని మంత్రి నారాయణకు బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ఓవెన్ తెలిపారు. ఇటీవల అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన బాగా జరిగిందని డిప్యూటీ హై కమిషనర్ గుర్తు చేశారు. బుధవారం రాజధాని అమరావతిలో మంత్రి నారాయణతో బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌తో కూడిన ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని ఆ బృందానికి మంత్రి పి. నారాయణ సోదాహరణగా వివరించారు. రాజధాని అమరావతి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని ఈ సందర్భంగా వారికి పి. నారాయణ తెలిపారు. అమరావతిలోని బ్రిటన్ డిప్యూటీ హై కమిషనర్ స్థానిక ఐకానిక్ భవనాల డిజైన్లు యూకేకు చెందిన నార్మన్ ఫాస్టర్ రూపొందించారని ఆ బృందానికి వివరించారు. ప్రదానంగా రాజధాని నిర్మాణాల్లో డిజైన్, ఇంజనీరింగ్ సేవల్లో ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ఆసక్తి ఉందని ఉందని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న యూకే ఇన్‌ఫ్రాస్టెక్చర్ ఎక్స్‌పోర్ట్ గ్రూప్ చైర్ పర్సన్ పర్వీన్ వెల్లడించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని ఆ ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్‌తోపాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మరో వైపు తెలుగు రాష్ట్రాల్లో బ్రిటన్ ప్రభుత్వ వ్యవహారాలను డిప్యూటీ హై కమిషనర్ పర్యవేక్షిస్తున్న విషయం విదితమే.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : సీఐ మధు



**మధిర, జూన్ 25 :** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని మధిర రూరల్ సీఐ మధు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దెందుకూరు గ్రామ జడ్పీహెచ్ఎస్‌లో మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. .యువత తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటు పడి వృథా చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని కోరారు. మత్తు పదార్థాల భారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనం అవుతోందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు, సమాజంలో గౌరవం లేకుండా పోతుందన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు, మాదక ద్రవ్యాలు వాడటం అలవాటు చేసుకున్న వారు అనేక ఇబ్బందులు పడుతార న్నారు. ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వీటిని సేవించిన వారి మానసిక పరిస్థితి భిన్నంగా ఉంటుం ఓదన్నారు. విద్యార్థులు అలాంటి వారితో కలిసి ఉండటం మంచిది కాదన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి, సిబ్బంది, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ నామినేషన్



**వాషింగ్టన్** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతికి అధికారికంగా నామినేషన్ దాఖలైంది. ఇజ్రాయెల్–ఇరాఎమధ్య తీవ్ర స్థాయికి చేరిన కాల్పుల విరమణకు ఆయన తీసుకున్న చొరవ, మధ్యవర్తిత్వం ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఈ మేరకు అమెరికా ప్రతినిధి బడ్డీ కార్టర్ నామినేషన్ సమర్పించారు. 12 రోజుల్లో యుద్ధాన్ని ఆపిన నేతగా ప్రశంస12 రోజుల పాటు ముదిరిన ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధాన్ని, ట్రంప్ హస్తక్షేపంతో ఆపగలిగినందుకు ఆయనను 'చారిత్రాత్మక నాయకుడు'గా ప్రశంసిస్తున్నారు. శాంతి సాధనలో ఆయన పాత్ర అసాధారణమని బడ్డీ కార్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ కమిటీ ట్రంప్ నామినేషన్‌ను పరిగణలోకి తీసుకుంది. విమర్శల ముప్పేటలో ట్రంప్ఇక మరోవైపు, ట్రంప్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచంలోని యుద్ధాలకు మూలకారణమే ఆయన అని ఇరాన్, రష్యా నేతలు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్–రష్యా మధ్య మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారన్న విమర్శలు ఊపందుకున్నాయి. ట్రంప్ పాలనలో వివాదాస్పద నిర్ణయాలురెండోసారి అధ్యక్షుడిగా ఉన్న కాలంలో ట్రంప్ తీసుకున్న కొన్ని విధానాలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. దిగుమతి సుంకాలు పెంపు, వలసదారులపై కఠిన నిబంధనలు, ట్రాన్స్‌జెండర్లపై ఆంక్షలు వంటి చర్యలు ఆయన పాలనకు ప్రత్యేకతగా నిలిచాయి. అయితే శాంతి సాధనలోనూ కొంత పరిణితి చూపించిన నేతగా ఆయనను కొందరు మన్నిస్తున్నారు. నోబెల్ నామినేషన్ చుట్టూ %ొ%ట్రంప్ నామినేషన్ రాజకీయంగా కూడా చర్చనీయాంశమైంది. శాంతి సాధనకే ఈ బహుమతి ఇవ్వాలా, లేక రాజకీయ శక్తుల ప్రతిష్టాపనకేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ సందర్భంలో నోబెల్ కమిటీ నిర్ణయం ఏ మలుపు తిరుగుతుందో అని ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. రెండోవ సారి అమెరికా అధ్యక్షుడు అయిన డొనాల్డ్ ట్రంప్ అగ్రరాజ్య పాలనలో అనే మార్పులు తీసుకొచ్చారు. దిగుమతి సుంకాలు, వలసవాదంపై ఉక్కుపాదం, ట్రాన్స్‌జండర్లపై కఠినంగా వ్యవహరించడం వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం 12 రోజుల్లోనే ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం ఆపిన ట్రంప్, 3 సంవత్సరాలుగా ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని విమర్శలు వస్తున్నాయి. అటు భారత్, పాక్ యుద్ధంలో కూడా అమెరికా కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం చేసిందని చెప్పుకుంది.

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు



ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖిల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకు న్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపో తున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి.

# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం



- కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం
- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్25:** ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది.

# దేశచరిత్రలో చీకటి అధ్యాయం



పత్రికాస్వేచ్ఛ వంటివి కూడా నిషేధానికి గురయ్యాయి.ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ఎమర్జెన్సీపై గొంతెత్తినవారిని 'మీసా' చట్టం కింద నిర్దాక్షిణ్యంగా జైలుపాలు చేస్తూ వికృతానందం పొందింది. ఎందరో నేతలు జైలుపాలయ్యారు. వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పించే హెబియస్ కార్పస్ పిటిషన్లు సైతం ఎమర్జెన్సీ సమయంలో దాఖలు చేయకూడదన్న నిర్బంధం ఉండటంతో న్యాయస్థానాలు సైతం చేష్టలుడిగి చూస్తూ మిన్నకుండిపోయాయంటే, ఎంతటి నిరంకుశ పరిస్థితులు కొనసాగాయో ఊహించుకోవచ్చు. చివరకు జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ దేశాయ్ వంటి అనేకమంది ప్రజాస్వామికవాదుల నేతృత్వంలో ఉవ్వెత్తున ఎగసిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమానికి తలొగ్గి, ఇందిర 1977లో ఎన్నికలు నిర్వహించారు. సహజంగానే ప్రజల ఆగ్రహావేశాలు అప్పటి ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయి, జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక్కడ చెప్పుకోదగిన విశేషమేమంటే, అధికారంలో ఉన్న పాలకులు ప్రజాస్వామ్య విధానాలకు తిలోదకాలు ఇచ్చి, నియంతృత్వ విధానాలను అందిపుచ్చుకున్నా, సాధారణ ప్రజలు మాత్రం గాంధేయమార్గంలోనే తమ నిరసనలు కొనసాగించడం. ఎమర్జెన్సీని వ్యతిరేకించి, ఉవ్వెత్తున ఉద్యమాన్ని ముందుండి నడిపిన నేతలు, అందులో పాల్గొన్న ప్రజలు హింసాయుత విధానాలకు పాల్పడకుండా, లక్ష్యాన్ని సాధించడం- మహాత్ముడి అహింసా విధానానికి గల శక్తి ఏమిటో మరొకసారి నిరూపించింది.ఎమర్జెన్సీలో జరిగిన అరాచకాలపై తదనంతర కాలంలో జస్టిస్ షా కమిషన్ దర్యాప్తు జరిపి, అందజేసిన నివేదికను 1980లో తిరిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేయడాన్ని బట్టి ఆనాటి అరాచకాలపై అది గుణపాఠాలేమీ నేర్వలేదన్న విషయాన్ని చెప్పకనే చెబుతోంది. బహుశా, అందుకేనేమో, మరో నాలుగేళ్లకు తెలుగునాట ఎన్‌టిఆర్‌ను కుట్రపూరితంగా పదవీభ్రష్టుణ్ని చేసి, మరోసారి అప్రతిష్ఠను మూటగట్టుకుంది. రాజకీయ నేతలు పులుగడిగిన ముత్యం లా ఉండాలని భావించడం ఈ రోజుల్లో అత్యాశే అవుతుంది. కానీ అధికారం కోసం అర్రులు చాచుతూ, ప్రజాస్వామిక విలువలను తోసిరాజని, నియంతృత్వ పోకడలుపోతే ఎవరికైనా పరాభవం తప్పదని చెప్పడానికి నాటి ఎమర్జెన్సీయే ఓ ఉదాహరణ. అరాచకాలు, దమనకాండతో అధికారాన్ని గుప్పిట పట్టాలని భావించే నేతలు ఎవరికైనా ఈ అత్యయిత స్థితి ఓ గుణపాఠం కావాలి.

ఒక పోలీస్ అధికారి ఎవరినైనా అన్యాయంగా కాల్చి చంపినా హతుడి తాలూకు బంధువులు కోర్టును సైతం ఆశ్రయించడానికి వీలులేని పరిస్థితులు ఏ ఆటవిక రాజ్యంలోనో తప్ప ఈ ఆధునిక ప్రపంచంలో ఉండవని భావించడం కద్దు. కానీ, అలాంటి పరిస్థితులు స్వతంత్ర భారతావనిలో ఒక దశలో తాండవించాయని, ప్రజల ప్రాథమిక హక్కులను సైతం కాలరాచి, నియంతృత్వం రాజ్యమేలిందని చెబితే చరిత్ర తెలియనివారికి విడ్డూరంగా ఉండవచ్చు. కానీ, అది చేదునిజం. నేటికి సరిగ్గా 50 ఏళ్ల క్రితం అమలులోకి వచ్చి, 21 నెలలపాటు నిరవధికంగా కొనసాగిన అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ)లో చోటుచేసుకున్న పరిణామాల గురించి తెలుసుకుంటే, ఇది మహాత్ముడు నడయాడిన నేలేనా ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మగా ఉన్న భారతావనిలో ఇంతటి దౌర్జన్యకర పరిస్థితులు తాండవించాయా అని ముక్కున వేలేసుకోకమానరు. భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా, ప్రపంచ దేశాలలో మన ప్రతిష్ఠ మంటగలిసిన సంఘటనగా ఎమర్జెన్సీ నిలిచిపోయిందనడానికి ఏమాత్రం సందేహించనక్కరలేదు. ఎమర్జెన్సీ విధించడానికి దేశంలో అసాధారణ పరిస్థితులు నెలకొని ఉండాలి. అంటే.. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లుతుందని భావించిన పక్షంలోనో, అంతర్గతంగా అల్లర్లు చెలరేగి, అవి దేశ భద్రతకు ముప్పుగా పరిణమిస్తాయని భావించిన పక్షంలోనో 352వ అధికరణం కింద అత్యయిక పరిస్థితిని విధించే అవకాశాన్ని రాజ్యాంగం కల్పిస్తోంది. కానీ ఇలాంటి అసాధారణ పరిస్థితులు ఏమీ లేకపోయినా, రాయ్‌బరేలీ నుంచి తన ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ప్రకటించడాన్ని సహించలేని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో అంతర్గతంగా అల్లర్లు చెలరేగుతున్నాయనే కుంటిసాకుతో రాష్ట్రపతి ద్వారా ఎమర్జెన్సీ విధింపజేశారు. దీంతో ప్రజల ప్రాథమిక హక్కులే కాదు,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అనంత జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు హత్యలపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సీరియస్



**అనంతపురం :**అనంతపురం జిల్లాలో హత్య కేసులను ఛేదించేందుకు రంగం లోకి ప్రత్యేక పోలీసు బృందాలువెంటనే ఛేదించ చాలని ఎస్పీ ఆదేశాలు జారీచేశారు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అనంతపు రంలోని బళ్లారి బైపాస్‌లో గార్లదిన్నె మండలం కోటం కకు చెందిన చిదానంద నిన్న హత్యకు గురి కాగా రాచానపల్లి వద్ద సురేష్ హత్యకు గురి కావడాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సీరియస్ గా తీసుకున్నారు.ఈ హత్యలకు కారకులు ఎవరైనా వెంటనే ఛేదించాలని ఎస్పీ అనంతపురం నాల్గవ పట్టణ మరియు రూరల్ పోలీసులను ఆదేశించారు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దింపారు. సంబంధిత సి.ఐ ల ఆధ్వర్యంలో ఈ బృందాలు గాలిస్తున్నాయి. అనుమానితులను గుర్తించి విచారిస్తున్నారు. ఈ రెండు వేర్వేరు హత్యా ఘటనలను వెంటనే ఛేదించాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు ఏమాత్రం అలసత్వం వహించినా చర్యలు తప్పవని సంబంధిత పోలీసు అధికారులను హెచ్చరించారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**అనంతపురం :** ఎంపీడీవో ఆఫీస్ ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్లేస్టిపులు ఇవ్వాలని ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్య వసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి,మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంత పేదలకు ఒక వరం లాంటిది అన్నారు అలాంటి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చట్టాన్ని పక్కదారి పట్టిస్తున్నారు అందులో భాగంగానే అనేక మార్పులను తీసుకొని వచ్చి నెలలు తరబడి చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనారు ఇప్పటికి ఉదయ కొండ మండలంలో గత నాలుగు నెల నుండి చేసినటువంటి పనులకు 7, 8 వారాల బిల్లులు చెల్లించలేదన్నారు చట్టం ప్రకారం చేసిన పనులకు 14 రోజులలోపు బిల్లులు చెల్లించాలన్నారు పనుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించా లని శ్రామికులకు పనిముట్లు ఇవ్వాలని షే స్లిప్పులు ఇవ్వాలని ఉపాధిహామీ మేట్లకు పారితోషికం చెల్లించాలని జాబ్ కార్డు కు 200 రోజులు పనులు కల్పించి రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా వంద రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు చిన్న ముష్టూరు పెద్ద ముష్టూరు మోపిడి గ్రామాలలో 270 రూపాయలకు మించి కూలి రావడం లేదని కూలీలు ఆవేదన చెందారు చట్టం ప్రకారం ప్రస్తుతం 270 రూపాయలు కూలి రావాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ వెంకటేశు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మురళి వీరాంజనేయులు రవి సిద్దప్ప నాయకులు సుంకన్న లక్ష్మన్న ఎర్రిస్వామి రామాంజనేయులు ధనంజయ పాల్గొన్నారు

## చర్చకు రమ్మంటే పోలీసుల ద్వారా అడ్డుకున్నారు పల్లె రఘునాథ్ రెడ్డి మీకు ఇది తగునా: దాసిగానిపల్లి కుల్లాయప్ప




**అనంతపురం :**మాకు స్టేషన్లు కొత్త కాదని అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేసిన ఎస్సీ జన సంఘం నాయకుడు దాసుగాని కుల్లాయప్ప చర్చకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారనిమాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు పల్లె రఘునాథ్ రెడ్డి పై వస్తున్న ఆరోపణలు అలాగే ముదుగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మీద వస్తున్న ఆరోపణల మీద చర్చా వేదికకు ప్రజా సంఘాలు పిలుపునివ్వగా.దీనిని పోలీసులు భగ్నం చేశారు. ఎస్సీ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాసుగాని కుల్లాయప్ప అంబేద్కర్ విగ్రహం వేదికగా చర్చకుపిలుపునిచ్చారు. అయితే ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి ఆయన అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా దాసుగాని కుల్లాయప్ప మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చర్చకు రమ్మంటే పోలీసుల ద్వారా అడ్డుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. మీలో నిజాయితీ ఉంటే ఎందుకు పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారని నిలదీశారు.మాకు పోలీస్ స్టేషన్లు, కేసులు కొత్త కాదని. ఇలాంటి వాటిని కచ్చితంగా ఎదుర్కొంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కుల్లాయప్ప స్పష్టం చేశారు. తాము ఎక్కడా శాంతి భద్రతలకు విగాథం కలగకుండా శాంతియుత వాతావరణం లో చర్చా వేదిక ద్వారా సమస్యను పరిష్కరించు కుందామని పిలుపునిచ్చామని కానీ పోలీసులు ఇలా అరెస్టు చేయడం సరైంది కాదని కుల్లాయప్ప అన్నారు భవిష్యత్తులో కూడా పల్లె రఘునాథ్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీలపై చేస్తున్న దురాఘతాల మీద తమ పోరాటం కొనసాగుతుందన్నారు

## కళ్యాణదుర్గం పట్టణంలోఅంబేడ్కర్ భవనం నిర్మించాలి.సాకే హరి డిమాండ్




**అనంతపురం :** అభివృద్ధి సంక్షేమం కోసం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.బుధవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత కుమార్ ను జేఏసీ ఆధ్వర్యంలో కలిసి అంబేద్కర్ భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి మాట్లాడుతూ.మూడు దశాబ్దాలు కాలంగా ఎస్సీ నియోజకవర్గంగా కొనసాగినప్పటికీ అంబేద్కర్ భవనం గురించి ఎవరు ఆలోచించకపోవడం చాలా బాధాకరమన్నారు.కుల,ప్రజా సంఘాల పోరాట ఫలితంగా 95 సెంట్లు అంబేద్కర్ భవనానికి కేటాయిస్తే కొంత స్థలం అక్రమణాలకు గురి కావడం జరిగిందన్నారు.అధికారులు కబ్జాదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం ఇప్పటికే రెండు కోట్లు నిధులు విడుదలైతే నిర్లక్ష్యం కారణంగా నిధులు వెనక్కి వెళ్లిపోవడం దురదృష్టకరమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేటాయించిన స్థలంలో అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేయడానికి ముందు కు రావాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ అంబేద్కర్ భవనాలు నిర్మాణాల కోసం విస్తృతస్థాయిలో ఉద్యమాలు చేస్తామన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు చెలిమప్ప,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసులు.దళిత సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐదకల్లు రామాంజీ నేయులు,సమత సైనిక్ దళ్ ఈశ్వర ప్రసాద్,జేఏసీ నాయకులు రామకృష్ణ,నారాయణస్వామి,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల ఉచ్చులో యువ భారతం

**(26 జూన్ “అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం” సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్లకు పైగా ప్రజలు, ముఖ్యంగా యువత (15 - 64 ఏండ్లు), మాదకద్రవ్యాల దురలవాట్ల విష వలయంలో చిక్కి విలవిల్లాడుతూ, పలు సవాళ్లకు తెర లేపుతున్నారు. గత దశాబ్ద కాలంలో కన్నాబిస్ ఆధారిత డ్రగ్స్ అక్రమ వినియోగం 25 శాతం పెరగడం ఓ ప్రమాదకర హెచ్చరికగా తీసుకోవాలి. మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం సాలీనా 400 బిలియన్లు దాటడంతో పాటు నేరాలు, ఘోరాలు, అవినీతి, హింస, వింతపోకడలు, మానవ అక్రమ రవాణా, తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. దినదినం అత్యంత సామర్థ్యం లేదా దుష్ప్రభావం కలిగిన డ్రగ్స్ మార్కెట్‌లో పలు రూపాల్లో విచ్చలవిడిగా ప్రత్యక్షం కావడం, యువతతో పాటు పాఠశాల పిల్లలు కూడా దురలవాట్లకు తలవంచడంతో పలు ఆందోళనకర అనారోగ్యాలకు, చివరికి ప్రాణాలు పోయే దుస్థితికి చేరడం చూస్తున్నాం. ఇలాంటి అవాంఛనీయ విష వలయాలు పేదరికాన్ని, అశాంతిని పెంచుతున్నాయి.

**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం:**

ప్రమాదకర, ప్రాణాంతక మాదక ద్రవ్యాల దురలవాట్ల పట్ల సామాన్య జనాల్లో అవగాహన కలిగించడానికి ప్రతి ఏట 26 జూన్ రోజున ఐరాస - డబ్ల్యూహెచ్ఓ చొరవతో “అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం (ఇంటర్నేషనల్ డే అగెనిస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్)”ను పాటించడం 1988 నుంచి ఆనవాయితీగా మారింది. మాదక ద్రవ్యాల నిర్మూలనతో విద్య, ఆరోగ్యం, న్యాయం, ప్రత్యామ్నాయ జీవనోపాధులు సుసాధ్యం అవుతున్నాయి. మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో పాటు వాటి అక్రమ రవాణా అనైతిక యంత్రాంగాలను ఛేదించడం, కట్టడి చేయడంతో సామాజిక ఆర్థిక ప్రగతి సుసాధ్యం అవుతుంది. మాదక ద్రవ్యాల దుర్వినియోగంతో పాటు అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వాలు, సంస్థలు, పౌర సమాజం సమన్వయంతో ముందుకు సాగుతూ, డ్రగ్స్ లేని ప్రపంచాన్ని నిర్మించా ప్రయత్నాలను ముమ్మరం చేయాలి.

**మాదక ద్రవ్యాల దురలవాట్ల దుష్ప్రభావాలు:**

ముఖ్యమైన మాదక ద్రవ్యాల జాబితాలో స్టిమ్యులెంట్స్ (కొకైన్ లాంటివి), డిప్రసెంట్స్ (ఆల్కహాల్ లాంటివి), పెయిన్ కిల్లర్స్ (హెరాయిన్ లాంటివి), హాలూసినోదెన్స్ (ఎల్ఎస్‌డి లాంటివి) వర్గాలు వస్తాయి. మాదక ద్రవ్యాల్లో మరుజువానా, ఓపినాయిడ్స్, కొకేయిన్, ఆల్కహాల్, ఆంఫిటమైన్స్, కన్నాబిస్, ఏటిఎస్, సెడెటివ్స్, ఇన్హలెంట్స్, హాలూసినోయిడ్స్ మొదలగునవి వస్తాయి. మదక ద్రవ్యాల దుర్వినియోగ వలయంలో చిక్కిన అభాగ్యులకా శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యలు ఉత్పన్నం అవుతాయి. డ్రగ్స్ వాడకం పెరిగితే గుండె జబ్బులు, స్ట్రోక్, ఊపిరితిత్తులు-నోటి క్యాన్సర్స్,హెచ్ఐవి,హెపటైటిస్,శ్వాస ఇబ్బందులు, కాలేయం/మూత్ర పిండాల సమస్యలు,బరువు తగ్గడం, నిద్రలేమి, అనవసర ఆవేశం, ఆందోళన, టిబీ, జ్ఞాపక శక్తి, తడబాటు, చులకన కావడం, కుటుంబ సంబంధాల విచ్ఛిన్నం, చివరికి మరణం లాంటి పలు ఇతర సమస్యలు కూడా ఉత్పన్నం అవుతున్నాయి. భారతంలో 14.6 శాతం మంది ఆల్కహాల్‌ను, 2.8 శాతం కన్నాబిస్ ఉత్పత్తులను,2.06 శాతం ఓపినాయ్స్‌ను, 1.08 శాతం సెడేటివ్స్‌నువాడుతున్నట్లు తేలింది.ఢిల్లీ,పంజాబ్, హర్యానా, అస్సాం, మిజోరాం, మణిపూర్, సిక్కిం, యూపీ రాష్ట్రాల్లోనే సగానికి పైగా డ్రగ్స్ వినియోగదారులు ఉన్నట్లు తేలింది. మాదక ద్రవ్యాల దుర్వినియోగాల కట్టడికి భారత ప్రభుత్వం “నిషా ముక్త్ భారత్ అభియాన్, డ్రగ్ డీ-అడిక్షన్ కేంద్రాలు,ఎన్‌సిబీ, కోసుకున్న యువతలో నైపుణ్యాలు లేదా సామర్థ్యం పెంచడం లాంటివి కొనసాగాలి.విద్యాలయ పరిసరా ల్లో డ్రగ్స్ దొరక్కుండా గస్తీలను పెంచి, మత్తులో జీవితాలను చిత్తు చేసుకోకుండా, మాదక ద్రవ్యాలు మానవ ప్రగతికి ప్రతిబం ధకాలని తలిచి, రేపటి ఆరోగ్యకర పౌర సమాజ స్థాపనకు నేడే పునాదులు వేద్దాం, “నో టు డ్రగ్స్” అంటూ యువభారతం నినదించాలి.

డా: మధుసూదన్ రెడ్డి బుర్ర

# డిజిటల్ యుగంలోన కొనసాగుతున్న అమానవీయ చిత్రహింసలు

**(26 జూన్ “ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం” సందర్భంగా)**

చిటికెడు రుణం కోసం వెట్టిచాకిరీ దురాచారాలు, బాల కార్మికుల శ్రమను దోచే సంపన్న కుసంస్కారులు, ఆలి నోట్‌లో గుడ్డలు కుక్కి చిత్రహింసలు చేస్తున్న మనసులేని భర్తలు, దినదినం అమానవీయ చిత్రహింసలకు గురవుతున్న అభాగ్యులు ఎందరో నిశ్శబ్దంగా రోధిస్తున్నారు, ఓదార్పుకి ఆమెడ దూరం అవుతున్నారు. నేడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, తీవ్ర విపత్తుల నడుమ మిలియన్ల కొద్ది ప్రజలు ఇప్పుడు కూడా చిత్రహింసలను అనుభవించడం కొనసాగుతున్న వేళ ప్రపంచ దేశాలు ప్రతి ఏట 26 జూన్‌న “ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం (యూఎన్ ఇంటర్నేషనల్ డే ఇన్ సపోర్ట్ ఆఫ్ విక్టిమ్స్ టార్చర్)” పాటించడం ఆనవాయితీగా మారింది. సరైన కారణం లేకుండా అమానవీయంగా, ఉద్దేశ పూర్వకంగా హింసించడం లేదా బాధ పెట్టడాన్ని ‘టార్చర్’ లేదా ‘చిత్రహింస’గా నిర్వచిస్తారు.

**ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం:**

చిత్రహింస పెట్టడం నేరమని, మానవ హక్కులను హరించడం అమానవీయమని,చిత్రహింసలు బాధితుల కనీస జీవించే హక్కులను కాలరాస్తున్నారని, వ్యక్తిత్వ హననం జరుగుతున్నదని తెలుసుకోవాలి.నేడు కనీసం వందకు పైగా సాయుధ పోరాటాలు జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో అన్ని వయస్సుల ప్రజలు చిత్రహింసలకు గురవుతున్నారని అర్థం అవుతున్నది. ఐరాస ఏర్పాటు చేసిన ‘చిత్రహింస బాధితుల స్వచ్ఛంద నిధి’ ద్వారా ప్రతి ఏట కనీసం 50,000 మంది బాధితులకు న్యాయ, మానవీయ,మానసిక,వైద్య అవసరాలకు చేయూత ఇవ్వడం కొనసాగుతున్నది. స్వేచ్ఛకు దూరంగా నిర్బంధాల వలలో చిక్కుకున్న వారు, పిల్లలు-కౌమార యువత, శరణార్థులు, వలసదారులు, ఆదివాసీ జాతులు, లౌంగిక - లింగ ఆధార హింస బాధితులు లాంటి మిలియన్ల అభాగ్యులు నేడు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అల్పాదాయ దేశాల్లో చిత్రహింసలు కొనసాగుతున్నాయి.

**అల్పాదాయ దేశాల్లో అధిక చిత్రహింసలు:**

చిత్రహింస బాధితులు అధికంగా శ్రీలంక, ఇరాన్, ఇరాక్, అఫ్ఘానిస్థాన్, కాంగో, సూడాన్, ఇథియోపియా, టర్కీ, సిరియా లాంటి దేశాల్లో ఉన్నట్లు వివరాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి అభాగ్య చిత్రహింస బాధితులకు మద్దతుగా ప్రజల్లో అవగాహన పెంచడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, వారికి మానవ హక్కులు కల్పించడం, సామాజిక మాద్యమాల వేదికగా బాధితుల పక్షాన గళాలు విప్పడం, బాధితుల పరిరక్షణ చట్టాలకు పదును పెట్టడం, బాధితుల జీవిత గాథలను వినిడం లాంటివి ఐరాస అంతర్జాతీయ చిత్రహింస బాధితుల మద్దతు దినం వేదికగా జరగాలి.చిత్రహింస బాధితులు దీర్ఘకాలిక మానసిక సమస్యలు,ఆందోళనలు,నిరాశలు,ఒత్తిడులు, నొప్పులు, తలనొప్పి, శ్వాస ఇబ్బందులు లాంటి వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని గమనించాలి. ప్రతి ఒక్కరు కనీస గౌరవాన్ని, మర్యాదను పొందడానికి అర్హులని తెలుసుకోవాలి. ఇలాంటి చిత్రహింస బాధితులకు మద్దతుగా నిలుస్తూ, అవసర చేయూతను అందిస్తూ, స్వేచ్ఛను బహుకరిస్తూ, మానవీయతను బతికిస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పులకు కారణం కావాలి. ఇలాంటి చిత్రహింసలు జరగకుండా చూసుకోవడం, బాధితులకు అండగా నిలవడం మన కనీస కర్తవ్యమని తెలుసుకుందాం, చిత్రహింసలు లేని పౌర సమాజాన్ని నిర్మించుకుందాం.

డా: మధుసూదన్ రెడ్డి బుర్ర

# మేము సైతం.. చెవిరెడ్డి కోసం..!

**- అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలు**
**- నల్ల జెండాలతో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులు**
**- అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్న నేతలు**





**వార్తలు :**“మేముసైతం చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.. అందులో భాగమే చెవిరెడ్డిని లిక్కర్ స్కాం కేసులో ఇరికించడం.. ఆయననే కాదు.. ఆయన బిడ్డను కూడా అందులో కలపడం దుర్మార్గం.. ఇంత కన్నా నీచమైన పని మరొకటి ఉండదు.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం కూలిపోక తప్పదు.. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలని పన్నుతున్న కుట్రలు చాలా కాలం నిలబడవు.. చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపిస్తాం.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని మీ కథ తేలుస్తామని హెచ్చరిస్తున్నాం..” అంటూ వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.పాకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు మీరు రాసిన రాజ్యాంగం మరుగునపెట్టి వారు తెచ్చుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను జైలు పాలు చేస్తున్నారు.. కూటమి పెద్దల కళ్లు తెరపించడానికి మీరు మళ్లీ పుట్టాలి అంటూ అంబేద్కర్ విగ్రహం ముందు మొరపెట్టుకున్నారు. అంతకు ముందు పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టుకున్న పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీ చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలు అందరికీ చెవిరెడ్డి ఏమిటి..? ఆయన కుటుంబ పరిస్థితులు ఏమిటి..? ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎంత..? అన్న విషయాలు తెలుసనన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని, ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు, పెట్టిస్తున్న నాయకులు భవిష్యత్తులో అంతకు అంత అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి ప్రతిపక్షం లేకుండా చేయడానికి అన్ని రకాల కుట్రలు చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. చెవిరెడ్డి వంటి ప్రజల మనిషిని జైలు పాలు చేసిన వీరికి పాలించే అర్హత లేదన్నారు. పోలీసులు కూడా కూటమి పెద్దలు చెప్పినట్టల్లా ఆడుతున్నారని, చట్టాన్ని న్యాయాన్ని పరిరక్షించడం ఎప్పుడో మరచిపోయారన్నారు. గత ఏడాది కాలంగా ఏపీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుండటం వల్ల ప్రజాస్వామ్యం కనబడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు తీసుకురావడం కోసం నిరతరం పోరాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి చేసిన ద్రోహాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తెలియపరుస్తామన్నారు. చెవిరెడ్డి కుటుంబంకు తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన ర్యాలీలో చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారి పాళెం, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా కలెక్టర్ స్పందించండి

**అనంతపురం :**కేజీబీవీ లో 6,7,8,9 వ తరగతులకు సీట్ల సంఖ్య ను పెంచాలని కేజీబీవీ హాస్టలలో విద్యార్థినీలకు మౌలిక వసతులు కల్పించాలని కేజీబీవీ లో విద్యార్థినీలకు ఇంటర్మీడియట్ సీట్ల సంఖ్య పెంచాలి. పీ డీ ఎస్ యూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కణేకల్ మండలం ఎమ్మార్వో కు వినతి పత్రంపీ.డీ.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షులు.మల్లెలప్రసాద్.మాట్లాడుతూఅనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కేజీబీవీ లో 6,7,8,9 వ తరగతులకు సీట్లు సంఖ్య పెంచాలి. ఎందుకంటే పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ గా ఉన్నారు. చాలా మంది విద్యార్థినీలు హాస్టల్లో ఉండి చదువుకోగలు గుతున్నారు. కావున 6వ తరగతి కు సీటు అప్లై చేసిన కొంత మందికి విద్యార్థినీలకు మాత్రమే సీట్లు రావడం జరుగుతుంది. అదే విధంగా 6,7,8,9 వ తరగతులకు సీట్లు పెంచాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ను కోరుతున్నాము. కేజీబీవీ లో కొన్ని చోట్ల తరగతి గదులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందుల కు గురవుతున్నారు, అదనపు తరగతి గదులు కూడా ఏర్పాటు చేయాలి.కే.జీ.బీ.వి లో సీట్లు పెంచడం వల్ల పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకోగలుగుతారు. కాబట్టి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుకోవడానికి ఎక్కువ మంది విద్యార్థినీలు మొగ్గు చూపుతారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిలిచిపోయిన నాడు, నేడు పనులను త్వరతగిన పూర్తి చేయాలి. కేజీబీవీ విద్యార్థులకు ట్రంకు పెట్టెలు,యూని పామ్ బట్టలు,ప్లేట్లు, బెంచీలు, కుర్చీలు, టేబుల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ లో ఉన్నటువంటి కాంపౌండ్ వాల్, బిల్డింగ్ పనులు, పెయింటింగ్, వైరింగ్, టైల్స్, మరుగుదొడ్లు, తాగడానికి మంచి నీరు,వీటిని త్వరతగితిన పూర్తి చేయాలి, కేజీబీవీ లో ఇంటర్మీడి యట్ విద్యార్థులకు కూడా సీట్ల సంఖ్యను పెంచాలి. కొన్ని చోట్ల కేవలం సీ.ఈ.సీ గ్రూప్ మాత్రమే ఉంది, కాబట్టి ఈ విద్యా సంవత్సరంలో ఎంపీసీ,బైపిసి, సిఇసి, హెచ్ సి, ఈ గ్రూపులను కేజీబీవీ లో అమలు చేయాలి, లేని పక్షంలో ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకరం చుడుతామని ఈ కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# అల్లూరి: సచివాలయంలో జరిగిన గర్భిణీ స్త్రీల శ్రీమంతం



**అల్లూరి జిల్లా :** అడ్డతీగల మండలంలో ఎల్లవరం గ్రామపంచాయతీ లో బుధవారం మట్లపాడు గ్రామానికి చెందిన,ముగ్గురు గర్భిణీ స్త్రీలు అయినా 1. పల్లాల వెంకటలక్ష్మి 2. ముర్రా భారతి. 3. కుంజం లక్ష్మి 4. కారు వరలక్ష్మి అనే ఈ నలుగురు, గర్భవతులకు సచివాలయంలో ICDS పరిధిలో అంగనవాడి టీచర్స్ ఆధ్వర్యంలో శ్రీమంతం జరిగినది. ఈ సమావేశంలో ఎంపీటీసీ, వార్డు నెంబర్స్,. సచివాలయం సిబ్బంది. గ్రామస్తులు, ఈ సమావేశంలో హాజరైనారు.

# ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు చర్యలు

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**త్వరలో విశ్వేశ్వరయ్య కూడలి కుదింపు**



**కర్నూలు జిల్లా :** నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు యస్. రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్, ఆర్ బి శాఖల అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వద్ద కిసాన్ ఘాట్ – బంగారు పేట వెళ్ళే రహదారిలో, కొత్త బస్టాండ్ సుందరయ్య కూడలి, వై.జంక్షన్ ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు, గాయత్రీ ఎస్టేట్ విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు కూడలి కుదింపునపు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ బి యస్ఈ మహేశ్వర్ రెడ్డి, డిఈఈ సాయిరాం, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ వైకాపా నాయకుడు మృతి



**నివాళులు అర్పించిన వైకాపా నాయకులు**

**యాడికి , జూన్ 25 :** మండల పరిధి రాయలచెరువు గ్రామం కురుమోజీపేట గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకుడు లారీ డ్రైవర్ , ఓనర్ ఖాజాహుస్సేన్ (మెంటల్ ఖాజా) అనారోగ్యంతో బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు.ఈ సమాచారం తెలియడంతో వైకాపా మండల కన్వీనర్ సంజీవరాయుడు రాయలచెరువు గ్రామ సీనియర్ నాయకుడు తలారి నాగేష్ ,ఉపసర్పంచ్ ప్రవీణ్ భౌతిక కాయానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఏపి సెక్రటేరియట్ నందు వివిధ శాఖల మంత్రులు సెక్రటరీలతో బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల హరి







**అనంతపురం**
ఆంధ్రప్ర దేశ్ సెక్రటరీయట్ యందు వివిధ శాఖల మంత్రులు సెక్రటరీల తో బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల సమస్యలపై మంత్రులు సవిత ను పయ్యావుల కేశవ్ ను టీజీ భరత్ ను సంధ్య రాణి ని మంత్రాలయం ఇన్చార్జి వాల్మీకి రాఘవేంద్ర ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ సెక్రటరీ ఐ ఏ ఎస్ కృష్ణ తేజ కి,రాష్ట్ర పోలీసు అధికారుల సంఘానికి సమస్యలు వివరించి వినతి పత్రాలు అందజేయ డం జరిగింది.వారు కూడా సానుకూలంగా స్పందించి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ సంద ర్భంగా వారందరికీ బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల హరి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు

# అక్రమ నిర్మాణాల కూల్చివేత ఆగనివ్వం..




**అల్లూరి: అడ్డతీగల :** ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు. తీగల బాబురావు.మధ్యవర్తులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని చట్టానికి ప్రజా ప్రతి నిధి విధులేమీ అతిథులు కారు. అల్లూరి జిల్లాలో గల ప్రతి మండలాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు ఎట్టి పరిస్థితుల్లో ఆగనివ్వమని ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16). అల్లూరి సీతారామరాజు జిల్లాలో అధ్యక్షులు. తీగల బాబురావు అన్నారు కొన్ని మండలా ల్లో అక్రమన దారుల తమ అక్రమ నిర్మాణాలను 30 అడుగుల మేర స్వచ్ఛందంగా తొలగించు కున్నారని అయితే ప్రభుత్వం నిబంధనలను ప్రకారమే కచ్చితంగా కొలతలు ఆధారంగా అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు జరుగుతాయని ఎవరు కూడా మధ్యవర్తులు మాటలు మోసపోయి డబ్బులు ఇవ్వమని అన్నారు కొందరు ప్రజా ప్రతినిధులు. వర్గీయులు బంధువులు కొలతల్లో మినహాయింపులు కలగా చేస్తే మనీ అక్రమ నిర్మాణాలు యజమాన్యులను నమ్మిస్తా డబ్బులు వసూలు చేస్తున్నారని అక్రమ నిర్మాణాలను యజమాన్యులను దృష్టికి వచ్చిందని కొలతల్లో మినహాయింపులు ప్రజా ప్రతినిధులు ఏమి కలెక్టర్లు కాదని ప్రజా ప్రతినిధులు వర్గీయులు మాటలు విని డబ్బులు ఇచ్చుకుని మోసపోవద్దని చట్టానికి ప్రజా ప్రతినిధులు ఏమి అతిధులు కాదని అన్నారు

# సచివాలయంలో పి వి టి జి సంక్షేమ పథకాల అవగాహన



**అల్లూ రి జిల్లా:** అడ్డతీగల మండలం ఎల్లవరం సచివాలయంలో, బుధవారం పీవీటి జి( కొండ రెడ్డి) కుటుంబాలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేశారో అన్ని పథకాలు కల్పిస్తుందని, ఇవి పొందాలి అంటే అందరికీ వాటిమీద అవగాహన ఉండాలి, వెలుగు ఏపీఎం,మాట్లాడుతూ అలాగే ఒక రాష్ట్ర ప్రభుత్వం కాకుండా కేంద్ర ప్రభుత్వం, ద్వారా మోదీ గారు, పి వి టి జి, ల వెలుగు ద్వారా కొన్ని ప్రత్యేక సంక్షేమ పథకాలు, పెట్టడం జరిగినది. వెలుగు నుండి పథకాన్ని పొందాలంటే ఆ సంఘంలో సభ్యురాలు అయి ఉండాలి. పీవీటీజీలు, అభివృద్ధి కోసం, పిల్లల చదువు కోసం, వ్యవసాయ అభివృద్ధి కోసం, ఉపాధి మార్గం కోసం, లక్ష రూపాయలు నుండి, రెండు లక్షల రూపాయల వరకు వెలుగు ద్వారా మంజూరు చేయటం జరుగుతుంది ఇన్సూరెన్స్ స్కీములు బ్యాంకు ద్వారా, PMJJY, PSVY, అనే స్కీములు వెనకబడిన వారికి వివరిస్తూ, వెలుగు ద్వారా అభివృద్ధి పరచాలని వివరిస్తూ వెలుగు,ఏపీఎం, ఈ సమావేశంలోమాట్లాడడం జరిగినది. అలాగే పివి టీజీల కోసం, 2,39,000 వేలు అవి హౌసింగ్ లోన్ లో ప్రధానమంత్రి మోదీ గారు అమలు చేయడం జరిగిందని ఈ స్కీముని ప్రతి ఒక్కరు గిరిజన పివిటి జీలు అభివృద్ధి చెందాలని, ఇల్లు కట్టుకోవడానికి కొన్ని దబాలుగా అమౌంట్ పే చేస్తామని కొండ రెడ్డి కుటుంబాలకు పూర్తి అవగాహన వివరిస్తూ హౌసింగ్,ఏఈ, రాజశేఖర్ మాట్లాడటం జరిగినది.

# ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు మతోన్మాద వ్యతిరేక పోరాటానికి సిద్ధం-:పి.మధు పిలుపు

**అనంతపురం :** :సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఎమర్జెన్సీ నాడు– నేడుర్యాలీ, సభ కార్యక్రమాన్ని నిర్వహించింది. స్థానిక రైల్వే స్టేషన్ నుండి గడియారం స్తంభం సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ మరియు సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పూర్వ కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ జూన్ 25 నాటికి సరిగ్గా 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జన్సీ ప్రకటించబడిందని, అర్ధరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్ష 13 వేల మందిని ప్రభుత్వం అరెస్టు చేసారన్నారు.ఇందులో కార్మిక యూనియన్ల నాయకులు,విద్యార్థి నాయకులే ఎక్కువగా ఉన్నారు.1974లోనే దేశంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన కార్మిక సమ్మెలు లాగే రైల్వే కార్మికుల సమ్మెను, తమ మనుగడకు ప్రమాదంగా ప్రభుత్వం భావించింది. బెంగాల్, కేరళ ప్రభుత్వాల ప్రభావంతో అప్పుడప్పుడే యువకుల్లో వామపక్ష భావాలు ఊపందుకుంటున్నాయి. అనంతపురం జిల్లాలోగణేనాయక్,గుంతకల్‌లో రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ యూనియన్ నాయకులు జి.జె .రావు (రైల్వే డ్రైవర్) కదలిక ఇమామ్,పెద్దన్న లను అరెస్టు చేశారు. 18 లక్షల మంది కార్మికుల మీద తీవ్ర నిర్బంధం సాగింది. భూములు, భూపంపకం, కార్మికుల హక్కులు, అలాగే రాష్ట్రాలు, రాష్ట్రాల హక్కులు ముందుకొచ్చాయి. బెంగాల్‌లో సిద్ధార్థ శంకరరాయ్ సెమీ ఫాసిస్ట్ టెర్రర్‌ను సిపిఐ(ఎం) ఎదిరించి పోరాడింది. ఇది పాలకవర్గ వ్యతిరేక శ్రేణుల్ని ఉత్సాహపరిచింది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీలో మార్క్సిస్టుల మీద పగబట్టి వ్యవహరించింది.వాస్తవంగా నాడు కార్మికులు,విద్యార్థులు, వామపక్షవాదులేప్రధానప్రతిఘటనదారులు.యాభయ్యేళ్ళ అనంతరం ఎమర్జెన్సీ చీకటి పాలన గుర్తు చేసుకుంటే, అంత కంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి నేడు కార్పొరేట్ మతోన్మాద నయా ఫ్యాసిస్ట్ పాలనలో ప్రజలు నిర్బంధాన్ని చవిచూడవల్సి వస్తోంది. ప్రొ:సాయిబాబా యు.ఎ.పి.ఎ. చట్టం కింద ఎలాంటి విచారణ లేకుండా పదేళ్ళ జైలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు.బ్రిటీష్ పాలనలో రాజద్రోహ నేరం కింద




మూడేళ్ళ కంటే ఎక్కువ కాలం విచారణ లేకుండా నిర్బంధిం చడానికి వీలు లేదన్నారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ నేడు బిజెపి పాలనలో పదేళ్ళు విచారణ లేకుండా నిర్బంధించే పరిస్థితి దాపురించింది. 370 అధికరణం రద్దు అయి జమ్ము కాశ్మీర్, లడక్ లాంటి ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం మృగ్యం అయ్యింది. మత విద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ సమైక్యత మీద విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది. గో సంరక్షణ పేరుతో ఆర్ఎస్ఎస్ మూక దాడులు పేట్రేగి పోతున్నాయి. దేశంలో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో అస్తిత్వ రాజకీయాల ప్రాతిపదికన పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాటి పౌరుల్ని పరాయివారుగా పాలకులే చిత్రించడం సాగిపోతున్నది. ఉగ్రవాద చర్యలను అరికట్టి , శిక్షించే అంశాన్ని వదిలిపెట్టి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సహనం కోరే వారిని మన దేశం నుండి పాకిస్తాన్ పంపాలని చెప్పే స్థాయికి వచ్చేసింది.ప్రజల చేత ఎన్నిక చేయ బడిన రాష్ట్ర ప్రభుత్వాల బిల్లులను గవర్నర్ వ్యవస్థ నిరవధికంగా తొక్కిపెట్టడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో ప్రశ్నించింది. ఇది రాష్ట్రాల హక్కులకు ఊరటనిచ్చింది. ప్రెసిడెన్సియల్ రిఫరెన్స్ పేరుతో సుప్రీంకోర్టు స్వతంత్రతను నీరుగార్చే ప్రయత్నాలుజరుగుతున్నా యి. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు వున్నా రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చకూడదని రాజ్యాంగం పేర్కొన్నది. దీన్ని సైతం సహించే స్థితిలో కేంద్రం లేదు. పార్టీ సినీయర్ నాయకులు ఓబులు మాట్లాడుతూ రైతుల ప్రయోజ



నాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలకు వీలుగా చట్టాలు రుద్దడానికి ప్రయత్నాలు చేసింది. 1926 బ్రిటీషు కాలంలో పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు చట్టాన్ని లేబర్ కోడ్‌ల పేరుతో అత్యంత నిరంకుశంగా రద్దు చేసింది. సంఘం పెట్టుకోవడం, యజమానితో బేరసారాలు ఆడటం, ఆఖరికి సమ్మెకు సిద్ధం కావటం అన్నింటినీ నేలరాసేస్తుందన్నారు .జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ భారతదేశం అన్న భావననే విషపూరితం చేసి, హిందూత్వను చొప్పిస్తున్నది దళితులు, గిరిజనులు మనువాద భావజాలం కింద నలిగిపోతున్నారు. నేడు మతోన్మాద బిజెపి దుష్ట పాలనను తిప్పికొట్టడమే 50 యేళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం మనకిచ్చే స్ఫూర్తి అన్నారు. పేదలు సొంత గూడు కోసం పోరాటాలు చేస్తున్నారని పేదల సమస్యల తీరెంత వరకు ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారానే పరిష్కారం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పి మధుగారు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి.ఓబులు రామరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.సావిత్రి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య ఆర్.చంద్రశేఖర్ రెడ్డి నగర కార్యదర్శి రామిరెడ్డి,కమిటీ సభ్యులు వై.వెంకట నారాయణ, ప్రకాష్ రెడ్డి, గోపాల్, ఇర్ఫాన్,వలీ నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీన, లక్ష్మీనారాయణ, లక్ష్మీ నరసమ్మ ,రామాంజనమ్మ, రాజు, బాలకృష్ణ, జీవ ఏటీఎం నాగరాజు, తిరుమలేశు, వరలక్ష్మి, అజాం, ఆది, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ విజ్ఞప్తి

**అనంతపురం :**ఉపాధ్యాయ బదిలీలలో అక్రమార్కులకు కొమ్ముకాసినవిద్యాశాఖఅధికారిఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా అక్రమ పద్ధతులతో వచ్చిన కొందరు ఉపాధ్యాయులను మీడియా పేరుతో బ్లాక్మెయిల్ చేస్తూ వసూలుకు పాల్పడుతున్న కొంతమంది విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలయందు అనంతపురం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు ఇచ్చిన సమాచారం మేరకు ఆన్లైన్ ద్వారా కొన్ని పాయింట్లు ఎక్కువ పడడం జరిగింది.అలాగే పౌజ్ పాయింట్స్లో కూడా తప్పిదాలు తప్పిదాలు జరిగాయి. మరికొన్ని పోస్టు లేని చోట ఎక్కువ పోస్ట్ ఉన్నట్లుగా చూపించడం కూడా వలన సాంకేతిక తప్పిదాలు జరిగాయి.దీనిని అదునుగా భావించి జిల్లా విద్యాశాఖలోని సిబ్బంది మరియు కొంతమంది విలేకరులు కలిసి వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులకు వసూలకు పాల్పడుతున్నారు.తమరు తప్పు చేసిన ఉపాధ్యాయులను గుర్తించి తగు చర్యలు తీసుకున్న యెడల వారికి బ్లాక్మెయిలింగ్ సమస్య ఉండదని మా అభిప్రాయమని ముఖ్యంగా స్టేషన్ పాయింట్లు విషయంలో గరిష్టంగా 24 పాయింట్లకు (3ఆర్ డి క్యాటగిరి) మించి ఉండకూడదు (8ఐ3=24) కానీ నాలుగు పాయింట్లకు మించి ఉపాధ్యాయులకు వేయడంలో అంతపురం విద్యాశాఖ



మాత్రమే సాధ్యం కానీ సగానికి పైగా 27 నుండి 30 పాయింట్లు ఏ విధంగా వచ్చాయిఈ ప్రస్తుత ట్రాన్స్ఫర్ ల లో 24 స్టేషన్ పాయింట్లు చొప్పున చాలా మందికి వచ్చాయి ఇలాంటి వారు ఉమ్మడి జిల్లాలో కుప్పలు తిప్పలుగా ఉన్నారు ఒక ఎస్జీటీ ( తెలుగు) లోనే 84 మంది పైగా స్టేషన్ సీనియారిటీ పాయింట్స్ వేసుకోవడం జరిగింది ఇది ఎలా సాధ్యం రిపోర్ట్స్ మెంట్ గురైన ఉపాధ్యాయులు 24 పాయింట్లు వచ్చే అవకాశం లేదు కానీ వారికి 24 పాయింట్లు వేయడంలో అనంతపురం జిల్లా విద్యాశాఖకు మాత్రమే సాధ్యమైది ఒకసారి రి అపాయింట్మెంట్ గురి అయితే 5 పాయింట్లు రెండుసార్లు రి అపాస్మెంట్ గురి అయితే ఏడు పాయింట్లు ఇవ్వడం జరిగిందిఇక్కడ స్టేషన్



పాయింట్లు వేసుకోవడానికి వీల్లేదు కొంతమంది ఈ రెండింటిని మరిచి ఎక్కువ అక్రమంగా ఎవరో ఏం చేయగలరు అనే దిమాతో ఎక్కువ పాయింట్లు వీరిపై విచారణ జరిపి వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము

# పగిలిపోయిన స్టోరేజ్ ట్యాంక్(ఊర బావి) ను వెంటనే మరమ్మత్తులు చేయించాలి, ఎస్సీ కాలనీ చర్చి దగ్గర ఉన్న సీసీ రోడ్డుపై ఆగుతున్న మురుగునీటి సమస్యలను పరిష్కరించాలి డివైఎఫ్ఐ

**కర్నూలు జిల్లా :**
పగిలిపోయిన స్టోరేజ్ ట్యాంకు వెంటనే మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కరిం చాలని అలాగే ఎస్సీ కాలనీ చర్చి దగ్గర ఉన్న సీసీ రోడ్డుపై ఆగు తున్న మురుగునీటి సమస్యలని పరిష్కరించాలని డివైఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర డిమాండ్ చేశారు.జిల్లా పంచాయితీ పరిపాలనా అధికారి గారికి డివైఎఫ్ఐ నాయకులు హరి కిషన్ రెడ్డి అంజి విశ్వనాథ్ రఘు మద్ది కిరణ్ తో కలిసి వినతిపత్రం అందజేశారు.ఆ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో దాదాపు 5 వీధులు తాగునీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని తెలియజేశారు ఆ సమస్యకు ప్రధాన కారణం గ్రామంలో ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంకు పగిలి పోవడం అని తెలియజేశారు.అలాగే ఎస్సీ కాలనీ చర్చి దగ్గర సీసీ రోడ్డు పై మురుగునీరు ఆగుతున్నాయి. ప్రజలు నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు దుర్వాసన ఈగలకు దోమలకు కేంద్రంగా మారింది.ఆ సమస్యలపై అనేకసార్లు గ్రామ సచివాలయం అధికారులకు సర్పంచ్ ఎంపిడిఓ గార్ల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని అన్నారు వారి నిర్లక్ష్యానికి గ్రామ ప్రజలు నెలకు ఒకసారి మంచినీళ్లు తాగాల్సిన పరిస్థితి ఉందన్నారు తమరైన జోక్యం చేసుకుని స్టోరేజ్ ట్యాంక్ మరమ్మ తులు



చేయించి ప్రతిరోజు మంచినీరు అందించే విధంగా చర్య లు చేపట్టాలని అలాగే ఎస్సీ కాలనీ చర్చి దగ్గర సీసీ రోడ్డుపై ఆగు తున్న మురుగునీటి సమస్యని కూడా శుభ్రం చేసి సమస్యని పరిష్కారం చేసే విధంగా చెర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పంచాయితీ అధికారి గారు స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పెదపెంకి విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన టిడిపి నేతలు



**పార్వతీపురం మన్యం జిల్లా జూన్ 25.** పార్వతీపురం బీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజకీయ స్వార్థంతో ప్రమాదం బారిన పడి గాయపడిన బలిజిపేట మండలం పెదపెంకి పాఠశాల విద్యార్థులను పార్వతీ పురం నియోజకవర్గం టిడిపి నేతలు బుధవారం ఉదయం పరామర్శించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను కలిసి పండ్లు అందజేసి కొంత నగదు సాయం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి రాజకీయ అవసరాల కోసం వాడుకున్న వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి ద్వారకా తిరుమలరావును కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 25,** పార్వతీపురం మన్యం జిల్లాలో మారు మూల పల్లెలకు సైతం బస్ సౌకర్యం మరింత మెరుగుపరిచేలా చూడాలని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి ద్వారక తిరుమలరావును ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. బుధవారం విజయవాడలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఎండి ద్వారక తిరుమల రావుని కలిసి పలు అంశాలపై చర్చించారు. పార్వతీపురం నియోజ కవర్గం లో రహదారులున్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఆర్టీసీ కి సంబంధించిన పలు అంశాలపై ఎండితో ఎమ్మెల్యే చర్చించారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుడి పై చర్యలు తీసుకోవాలి




**గార్ల :జూన్ 25** గార్ల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో సమయపాలన పాటించకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ఐ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ ధర్నా కార్యక్రమంలో మాళోత్.శాంతికుమార్, కేళోత్.సాయికుమార్ మాట్లాడుతూ...గార్ల 1 లో స్థానికంగా ఉన్నటువంటి పల్లే దవాఖాన వైద్య అధికారిగా విధుల్లో ఉంటూ,వర్ష భావ పరిస్థితుల్లో స్థానిక ప్రజలకు, రోగులకు అందుబాటులో లేకుండా 12 గంటలకు ముందే వైద్య ఉప కేంద్రాన్ని వదిలేసి నిత్యం వరంగల్ కి వెళ్ళిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.గార్ల మండలంలో స్థానికంగా ఉంటూ విధుల్లో సమయ పాలన పాటించవలసిన ఈ వైద్యుడు స్థానికంగా ఉండకుండా దూరప్రాంతాలైన వరంగల్ వంటి పక్కా జిల్లాల నుండి మొక్కుబడిగా వస్తు రోగులకు అందుబాటులో ఉండకుండా తరచూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తరచూ స్థానిక సిబ్బందికి జిల్లా డిఎంహెచ్వో కార్యాల యానికి వెళ్తున్న అని చెప్పి.. ఉన్నత అధికారుల పేర్లు చెప్పుకుని,సమావేశాల పేర్లు చెప్పుకుని దూర ప్రాంతమైన వరంగల్ జిల్లాకి ప్రయాణమవ్వటం నిర్లక్ష్య వైఖరి కీ నిదర్శనమన్నారు.ఈ వర్షాభావ పరిస్థితుల్లో ఏజెన్సీ ప్రాంతమైన గార్లలో స్థానికంగా ఉంటూ,సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించేలా జిల్లా కలెక్టర్, వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్,తేజిత్,చంటి, యుగేందర్, తరుణ్, వెంకన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు

## రాజశేఖర్ మృతిపై సిట్టింగ్ జిల్లా జడ్జి చేత విచారణ జరిపించాలి , నిందితులను కఠినంగా శిక్షించాలి :..

**అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు కోట సతీష్ డిమాండ్...**



**పెంచికల్ పేట్:జూన్ 25,** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం ఆగర్ గూడ కు చెందిన తుమిడే రాజశేఖర్ మృతిపై జిల్లా సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర దర్యాప్తు జరపాలని,నిందితుడు రాచకొండ కృష్ణతో పాటు మిగతా నిందితులను కఠినంగా శిక్షించాలని, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట సతీష్ డిమాండ్ చేశారు.మండలంలోని జిల్లేడ గ్రామంలో సంఘం కార్యాల యంలో పెంచికల్ పేట్ మండల అధ్యక్షుడు దుర్గం రమేష్, సభ్యులు కామెర తిరుపతి, సాయి,రవిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు,అనంతరంకోట సతీష్అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు మాట్లాడుతూ... ఆసిపాబాద్ జిల్లాలోని పల్లెల్లో షావుకారి వ్యవస్థ ప్రభలుతోందని, షావుకారులు,బడా భూస్వాములు, వ్యాపారస్థులు దళిత బహుజన యువకులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని, శ్రమకు తగిన వేతనం ఇవ్వటంలేదు. రైతుకూలీలు,పాలేర్లు, గుమాస్తాల పట్ల కులవివక్ష,అంటరాని తనం పాటిస్తున్నారు.నిత్యం అవ మానాలకు ,మనస్థాపనకు గురి అయినందున భరించెలేక, రాజశేఖర్ ఆత్మహత్య చేసుకున్నా డని,రాజశేఖర్ ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జిల్లా జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని.రాష్ట్ర ప్రభుత్వం రాజశేఖర్ కుటుంబానికి యాబై లక్షల ఎక్స్ గ్రేషియా,ప్రభుత్వ ఉద్యోగం మంజూరు చేయాలని కోరుతున్నాము.గ్రామాలలో పేద ప్రజలను పీడిస్తున్న షావుకారులు,భూస్వాములు, వ్యాపారస్థులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నాము.

# జర్నలిస్టులపై దాడులను ఖండించాలి నల్ల బ్యాడ్జీలతో. ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ నిరసన

**ములుగు జిల్లా, ఏటూరు నాగారం : జూన్ 25,** :ములుగు జిల్లా,తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడగా వారిని కఠినంగా శిక్షించాలని ,విలేకరులపై దాడులను ఆపాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుధవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు నల్ల బ్యాడ్జిలు ధరించి ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అబ్జల్ పాషా, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేశ్,ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్,విలేకరులు నూక ప్రభాకర్,వసంత రమేష్,ల కుమయ్య, చింతపల్లి వెంకటేశ్వర్లు,గంపల శివ,వసంత రమేష్ ,బోడ సత్యం,జూపాక కృష్ణ,లాలయ్య,యగ్గడి వెంకటేశ్వర్లు, కుదురుపాక ప్రవీణ్,గౌరీశంకర్,గణపనేని రవి ,ప్రతాప్, తిరుమల్,దామోదర్,పిట్టల శివ, చిటమటా గంగాధర్,వీరన్న, లకుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సిర్పూర్(టి)బగీచా లో ఖాన్ బ్రదర్స్ వంశస్తులా ఆత్మీయ ఆలింగన సభ

**ఖాన్స్ గెట్ టుగెదర్ కార్యక్రమానికి తరలి వచ్చిన ఖాన్ వంశస్తులు**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్**

**సిర్పూర్ టౌన్: జూన్ 25,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ హెడ్ కోటర్ సిర్పూర్(టి) మం డల కేంద్రంలోని భాగీచాలో ఖాన్స్ వంశస్తుల ఆత్మీయ అలింగన గెట్ టుగెదర్ కార్యక్రమం సిర్పూర్ (టి)ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఆధ్వర్యంలో స్వీట్లు విందు భోజనాలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక సభ నిర్వహించ డం జరిగింది.ఈ ఆత్మీయ కలయిక (గెట్ టుగెదర్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ! స్థానికంగా మండల కేంద్రానికి చెందిన ఖాన్స్ బ్రదర్స్ విదేశాలతో పాటు వివిధ రాష్ట్రంలలోని వివిధ మండలాలలో ఎక్కడె క్కడికో జీవించడానికి బతుకు దేరువు కోసం వెళ్లిన ఖాన్స్ బ్రదర్స్ వంశస్తులు వారి యొక్క స్థానిక నివాసమైన సిర్పూర్(టి)లో ఆత్మీయ కలయిక సభకు హాజరై బంధుమిత్రులతో కలిసి ఖాన్స్ వంశస్తులు ఈరోజు స్థానిక భాగీచాలో ఏర్పాటు చేసిన ఖాన్స్ గెట్ టుగెదర్ కార్యక్ర మంలో పాల్గొని ఆత్మీ ఆనందాల కళింగ నలో కేరింతల హోరు తో, సంతోషాల జోరుతో ఐక్యమత్యంతో ఏకమై ఒక్కరిపై ఒకరు ప్రేమా భిమానాలు,సంతోషాలు సుఖ-దుఃఖాలు పంచు కొని ఖాన్స్ బ్రదర్ల ఐక్యత చాటామని అన్నారు.రాను రాను ఇలాంటి కార్యక్ర మాలు మరెన్నో క్రమం తప్పకుండా నిర్వహిస్తా మని సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ అన్నారు.





# రాచకొండ క్రిష్ణ షాపు యజమానిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో పిర్యాదు.. జిల్లా హెచ్ ఆర్ సి కమిటీ

**రాజశేఖర్ కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా చేస్తున్న అగరగూడ గ్రామస్తులు...**
**మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రమేష్ ధర్నాలో పాల్గొనిమద్దతు...**
**కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్,,**
**జిల్లా హెచ్ ఆర్ సి కమిటీ, మండలకమిటీ సభ్యలు...**

**పెంచికల్ పేట:జూన్ 25,** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం అగర్గూడ గ్రామానికి చెందిన తుమ్మిడి రాజశేఖర్ తేదీ 23న తన ఫర్టిలైజర్స్ యజమాని అయిన రాచకొండ కృష్ణ రాజశేఖర్ ను దొంగ అంటూ అవమానించగా అతని వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్యానికి ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 24 వ సాయంత్రం మరణిం చాడు. విషయం తెలుసుకుని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు రాథోడ్ అర్జున్, పేరుక ప్రశాంత్, గురునులే శంకర్, సాయిరాం, పెంచి కలప్పేట ఎన్.హెచ్.ఆర్.సి సభ్యులు గోపి, భుజంగరావు, శేఖర్, మహేష్ కలిసి పెంచికల్పేట చేరుకుని బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. రాజశేఖర్ మరణానికి కారణమైన యజ మానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతడిని వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నిందితుడు ఇంటి ముందు బైఠాయించారు. ప్రభుత్వం స్పందించి మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.








# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం

**ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం జూన్ 25**
ములుగు జిల్లా ఎటూరు నాగారం మండలం. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారి ఆదేశాల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము ఏటూర్ నాగారం పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఐసిపిఎస్ ( వాత్సల్య ) వారి సహకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక అధ్యక్షతన ప్రారంభం కావడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎటూర్ నాగారం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు పేర్కొన్నారు. అనంతరం సిపిడిఓ ప్రేమలత గారు మాట్లాడుతూ డ్రగ్స్ పై యువతకు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అవేర్నెస్ పై యాంటీ డ్రగ్స్ల్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ వారు అందించిన బంగారు, వెండి, బ్రాంజ్ మెడల్స్ ను మరియు ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. మెడల్స్ సాధించిన విద్యార్థుల ను అతిథులు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాజ్ కుమార్, హరి, ఎన్ఎస్ఎస్ ఏ డి సి కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య,ఐక్యూఏసి కోఆర్డినేటర్ జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, రమేష్, భావన, భాస్కర్, జీవ వేణి, అభిలాష్, మున్ని తదితర అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది మరియు ఐసిపిఎస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామంలోని వైన్ షాప్ కారణంగా మద్యం మత్తులో మునిగిపోతున్న యువత, కుటుంబాలలో ఘర్షణలు

**-మద్యం కారణంగా కుటుంబాలలో ఘర్షణలు...**
**-బడికి పోయే పిల్లగాళ్లు సైతం మద్యానికి ఆకర్షితులవుతున్నారు...**
**-మద్యం మత్తులో యువత మత్తు పదార్థాలకు అలవాటు...**
**-ఉప్పరపల్లి వైన్ షాప్ ను తరలించాలంటూ గ్రామస్తుల ఆగ్రహం...**

**చెన్నారావుపేట: 25 జూన్** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలో నిబంధన లకు విరుద్ధంగా వైన్ షాప్ గ్రామం మధ్యలో ఉండడంవల్ల గ్రామస్తులకు, వాహనదారులకు, మరి ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు తలెత్తుతున్నట్లు కావున గ్రామం నుండి వైన్ షాప్ ను తొలగించాలంటూ సంఘాల నేతలు, రాజకీయ నాయకులు, యువకులు, ఉద్యోగ వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు, గ్రామ పెద్దలు, మహిళ సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉప్పరపల్లి గ్రామ ప్రజలే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల యువకులు, మగవారు మద్యానికి బానిసలై వారి జీవితాన్ని కోల్పోతున్నారు. మద్యం కారణంగా రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువై తున్నాయి. కుటుంబాలలో ఘర్షణలు పెరిగిపోతున్నాయి. మద్యం మత్తులో యువకులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు.బడికి పోయే పిల్లగాళ్లలో సైతం మద్యం సేవిం చాలనే ఆలోచనలు చెలరేగుతున్నాయి.చదువుకుంటున్న యువత జీవితంలో గొప్ప స్థాయికి చేరాల్సిన వారు మద్యానికి అలవాటు పడి జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారు.ఆ ప్రాంత ఆడ వారు చీకటి పడితే చాలు బయటికి వెళ్లాలంటే భయభ్రాంతు లకు గురవుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ పరంగా ఎక్సైజ్ శాఖ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న వైన్ షాపును తరలించాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు.




# ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గా బానోత్ శ్రవణ్ కుమార్ నియామకం

**నర్సంపేట: 25 జూన్** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జూన్ 22 నుండి 24 వరకు ఆర్మూర్ లో జరిగిన తెలంగాణ ప్రాంత అభ్యాసవర్గలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానా రెడ్డి ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గా బానోత్ శ్రవణ్ కుమార్ ను నియమించినట్లు ప్రకటించారు.శ్రవణ్ కుమార్ గతంలో హన్మకొండ జిల్లా కేంద్రంగా ఆర్ట్స్ కళాశాల ప్రెసిడెంట్ గా, ఆర్ట్స్ జోనల్ ఇన్చార్జిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ: తనపై నమ్మకంతో వరంగల్ జిల్లా కన్వీనర్ గా నియమించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రతినిత్యం విద్యార్థులకు సేవలు అందిస్తానని, అవినీతిని అంతం చేస్తానని తెలియజేశారు.



# బుమ్రా అంశంలో ప్లాన్ మార్చేది లేదు : గౌతం గంభీర్

**లీడ్స్:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఇండియా ఓడిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ప్రధాన బౌలర్ బుమ్రా ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఇంగ్లండ్‌తో ఆడే అయిదు టెస్టుల సిరీస్‌లో కేవలం మొదటి మూడు టెస్టులకు మాత్రమే బుమ్రాను ఎంపిక చేశారు. ప్రస్తుతం తొలి టెస్టు ఓడిన నేపథ్యంలో.. ఆ ప్లాన్‌ను ఎటువంటి మార్పు చేసేది లేదని ప్రధాన కోచ్ గౌతం గంభీర్(%+ఝఝఎ +ఝఎఎష్ట్రఅతీ%) తెలిపారు. వాస్తవానికి హెడ్డింగ్‌లీ పిచ్‌పై బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కానీ ఇంగ్లీష్ బ్యాటర్ల వికెట్లను తీయడంలో భారత్ విఫలమైంది. రెండో ఇన్నింగ్స్‌లో 371 రన్స్ టార్గెట్‌ను ఇంగ్లండ్ చాలా సులువుగా ఛేజ్ చేసింది.వర్క్ లోడ్ మేనేజ్మెంట్ వల్ల బుమ్రాపై అధిక వత్తిడి పెంచలేమని గంభీర్ తెలిపాడు.

తొలి మూడు టెస్టులకే అతన్ని ఎంపిక చేసినా..: ఇంగ్లండ్‌తో ఆడే అయిదు టెస్టుల సిరీస్‌లో కేవలం మొదటి మూడు టెస్టులకు మాత్రమే బుమ్రాను ఎంపిక చేశారు. ప్రస్తుతం తొలి టెస్టు ఓడిన నేపథ్యంలో.. ఆ ప్లాన్‌లో ఎటువంటి మార్పు చేసేది లేదని ప్రధాన కోచ్ గౌతం



గంభీర్ తెలిపారు. మొదటి టెస్టు ఓటమితో.. ఇంకా నాలుగు మ్యాచ్‌లే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అతని అంశంలో నిర్ణయాన్ని మారుచ్చుకునే అవకాశం లేదని గంభీర్ తెలిపారు. తమ ప్రణాళికల్లో ఎటువంటి మార్పు లేదని, అతనిపై వర్క్‌లోడ్ ఉందని, ఈ సిరీస్‌కు రాకముందే ఆ అంశంపై క్లారిటీ ఉందన్నారు. బర్మింగ్‌హామ్‌లో జూలై రెండో తేదీ నుంచి రెండో టెస్టు ప్రారంభంకానున్నది. అయితే ఏ రెండు టెస్టుల్లో బుమ్రా ఆడుతాడో ఇంకా స్పష్టంగా తెలియదు. తమ వద్ద అద్భుతమైన బౌలింగ్ బృందం ఉందని, దాంట్లో తనకు నమ్మకం ఉందని, నమ్మకంతోనే జట్టును ఎంపిక చేస్తామని, ఆశతో కాదన్నారు. లీడ్స్ టెస్టులో అయిదో రోజు ఓ దశలో గెలిచే స్థితిలో ఉన్నామని, మన బౌలర్లు రాణిస్తారని గంభీర్ పేర్కొన్నారు.

# వదిలేశారు తేలిపోయిన భారత బౌలర్లు

- **371 పరుగులను ఛేదించిన ఇంగ్లండ్**
- **డకెట్ శతకం.. క్రాలే, రూట్ అర్ధసెంచరీలు**
- **తొలి టెస్టులో గిల్ సేన ఓటమి**

**లీడ్స్:** తమ టెస్టు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ నుంచి ఐదు శతకాలు నమోదైనా ఫలితం లేకపోయింది. తొలి నాలుగు రోజులు భారత్ చేతిలోనే ఉన్న మ్యాచ్‌ను చివరి రోజు ఇంగ్లండ్ అద్భుత బ్యాటింగ్‌తో లాగేసుకుంది. 371 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన స్టోక్స్ సేన 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే ఐదు టెస్టుల సిరీసలో 1-0తో ముందంజ వేసింది. ఓపెనర్ డకెట్ (170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్‌తో 149) శతకానికి క్రాలే (65), రూట్ (53 నాటౌట్) అర్ధసెంచరీలు తోడు కావడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 82 ఓవర్లలో 373/5 స్కోరుతో నెగ్గింది. జేమీ స్మిత్ (44 నాటౌట్), స్టోక్స్ (33) సహకారం అందించారు. శార్దూల్, ప్రసిద్ధ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. మంగళవారం ఒక్క రోజే ఆతిథ్య జట్టు తమకు కావాల్సిన 350 పరుగులను రాబట్టడం విశేషం. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471, రెండో ఇన్నింగ్స్‌లో 364 పరుగులు చేయగా, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

చెమటోడ్చారు..: 21/0 ఓవర్‌నైట్ స్కోరుతో 371 పరుగుల ఛేదన ఆరంభించిన ఇంగ్లండ్ ఓపెనర్లు డకెట్, క్రాలే భారత బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. తొలి గంట కాస్తఆచితూచి ఆడినా ఆ తర్వాత చెలరేగారు. ముఖ్యంగా డకెట్ దూకుడుగా కనిపించాడు. పేసర్ బుమ్రా మినహా సిరాజ్, ప్రసిద్ధ్, శార్దూల్ లయను అందుకోలేకపోయారు. అటు ఓపెనర్లు బుమ్రాను జాగ్రత్తగా ఆడేస్తూ మిగతా పేసర్ల ఓవర్లలో బౌండరీలతో స్కోరును పెంచారు. దీంతో తొలి సెషన్‌లో వికెట్ కోల్పోకుండా 96




పరుగులు సాధించింది.

డకెట్ శతకం: లంచ్ బ్రేక్ తర్వాత ఇంగ్లండ్ స్కోరులో మరింత వేగం పెరిగింది. అటు భారత్ సైతం నాలుగు వికెట్లు తీయగలిగింది. డకెట్ చకచకా ఫోర్లు బాదేస్తూ సెంచరీ వైపు సాగాడు. అయితే తను 97 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను జైస్వాల్ వదిలేశాడు. ఈ టెస్టులో అతడు క్యాచ్‌లు వదిలేయం ఇది నాలుగోసారి. ఆ వెంటనే ఫోర్‌తో డకెట్ కెరీర్‌లో ఆరో శతకం పూర్తి చేశాడు. ఇక 41వ ఓవర్ సమయంలో వర్షం వల్ల 20 నిమిషాలపాటు అంతరాయం కలిగింది. ఆ తర్వాత భారత్ ఎదురుచూపులు ఫలించాయి. దాదాపు మూడు సెషన్ల పాటు విసిగించిన ఓపెనింగ్ జోడీని పేసర్ ప్రసిద్ధ్ విడదీశాడు. చక్కటి అవుట్ స్వింగర్‌తో క్రాలేను అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 188 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ప్రసిద్ధ్ తన తర్వాతి ఓవర్‌లోనే పోప్ (8)ను బౌల్డ్ చేసి రిలీఫనిచ్చాడు. అటు డకెట్ మాత్రం ఎదురుదాడి సాగిస్తూ ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లు, జడేజా ఓవర్‌లో సిక్సర్‌తో ధాటిని చూపాడు. కానీ 55వ ఓవర్‌లో డకెట్, బ్రూక్ (0)లను వరుస బంతుల్లో వెనక్కి పంపిన శార్దూల్ గట్టి ఝలక్ ఇచ్చాడు. 59వ ఓవర్‌లో వర్షం రెండోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు టీ బ్రేక్‌ను ప్రకటించారు. అప్పటికి ఇంగ్లండ్ విజయానికి 102 పరుగుల దూరంలో ఉంది.

ధనాధన్ ఆటతో: ఆసక్తికరంగా ఆరంభమైన చివరి సెషన్‌లో రూట్-స్టోక్స్ జోడీ అడపాదడపా బౌండరీలతో లక్ష్యం వైపు సాగింది. అటు ప్రసిద్ధ్ ఓవర్‌లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్న స్టోక్స్ ఐదో వికెట్‌కు 49 పరుగులు జోడించి జడేజాకు చిక్కాడు. ఇక ఆ తర్వాత రూట్‌కు జత కలిసిన జేమీ స్మిత్ ధనాధన్ ఆటతీరుతో విజయాన్ని ఖాయం చేశాడు. కొత్త బంతిని తీసుకున్నాక మరింత చెలరేగిన తను 82వ ఓవర్‌లో 4,6,6తో 18 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించాడు.

# టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించిన ఐసీసీ..!

## కెరియర్‌లో అత్యుత్తమ ప్లేస్‌కి రిషబ్ పంత్

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఇంగ్లండ్‌తో తొలి టెస్టుల్లో బ్యాక్‌టుబ్యాక్ సెంచరీలతో చెలరేగిన భారత స్టార్ వికెట్ కీపర్ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా ఏడో ప్లేస్‌కు చేరుకున్నాడు. లీడ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ సైతం టాప్-20లోకి ప్రవేశించాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో టీమ్ ఇండియా ఐదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇంగ్లండ్ 82 ఓవర్లలోనే 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించగా.. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు చేసిన రెండో వికెట్ కీపర్‌గా పంత్ నిలిచాడు. అంతకుముందు జింబాబ్వేకు చెందిన ఆండీ ఫ్లవర్ ఒకే టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక వికెట్ కీపర్.లీడ్స్ టెస్ట్‌లో పంత్ జాబితాలో భారతదేశం నుంచి ముగ్గురు తొలి ఇన్నింగ్స్‌లో 134, సెకండ్ ఇన్నింగ్స్‌లో 118 పరుగులు చేశాడు. అదే సమయంలో శుభ్‌మాన్ గిల్ ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 20కి చేరుకున్నాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో గిల్ సెంచరీ చేశాడు. టాప్ 20 టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో భారతదేశం నుంచి ముగ్గురు బ్యాట్స్‌మెన్ మాత్రమే ఉన్నారు. పంత్, గిల్‌తో పాటు యశస్వి జైస్వాల్ నాలుగోస్థానంలో ఉన్నాడు. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో యశస్వి సైతం సెంచరీ చేశాడు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు జరుగలేదు. హెడింగ్లీ టెస్ట్‌లో 14వసారి ఐదు వికెట్లు తీసిన తర్వాత భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 62 పరుగులు, సెకండ్



ఇన్నింగ్స్‌లో 149 పరుగులు చేసి ఇంగ్లండ్ విజయంలో కీలకపాత్ర పోషించిన బెన్ డకెట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈక్రమంలో టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు.ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ ఓలీ పోప్ మూడు స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి, జామీ స్మిత్ ఎనిమిది స్థానాలు ఎగబాకి 27వ స్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్ సీనియర్ ప్లేయర్ జో రూట్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. హ్యారీ బ్రూక్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన కేన్ విలియమ్సన్ మూడోస్థానంలో ఉన్నాడు. లీడ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బాల్, బ్యాట్‌తోనూ రాణించగా.. ఆల్‌రౌండర్ల జాబితాలో మూడుస్థానాలు మెరుగుపరుచుకొని ఐదోప్లేస్‌కు చేరాడు. టెస్ట్ ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ రవీంద్ర జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. శ్రీలంక-బంగ్లాదేశ్‌తో మధ్య తొలి టెస్ట్ డ్రాగా ముగియగా.. ఈ మ్యాచ్‌లో రాణించిన పలువురు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌నూలో మార్పులు జరిగాయి. గాలెలో టెస్టులో 163 పరుగులు చేసిన బంగ్లా ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోగా.. నజ్ముల్ హొస్సేన్ శాంటో ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు చేసి 21 స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి చేరుకున్నాడు.

# మరోసారి లేఆఫ్స్‌కు సిద్ధమైన మైక్రోసాఫ్ట్

ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు ) కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130కిపైగా కంపెనీలు దాదాపు 61 వేల మందికి పైగా ద్యోగులను తొలగించాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే.తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సంస్థ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. వచ్చే వారం ప్రారంభంలో లేఆఫ్స్ గురించి సంస్థ ప్రకటించే అవకాశం ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. వేలాది మందిపై ఈ ప్రభావం ఉండనున్నట్లు సమాచారం. తాజా సమాచారం. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. వరుస లేఆఫ్స్‌తో సంస్థలోని ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి




వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# బుమ్రా రెండో టెస్ట్ ఆడతాడా.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఏం చెప్పాడంటే

ఐదు టెస్టల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలైంది బ్యాటింగ్‌లో అమోఘంగా రాణించినప్పటికీ బౌలింగ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచింది. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా మాత్రమే కాస్తా మెరుగ్గా రాణించాడు. మిగిలిన బౌలర్లందరూ దారుణంగా విఫలమయ్యారు. అయితే ఐదు మ్యాచ్‌ల ప్రస్తుత సిరీస్‌లో బుమ్రా మూడు టెస్టలు మాత్రమే ఆడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ సిరీస్ ఆరంభానికి ముందే ప్రకటించింది.బుమ్రా లేకపోతే టీమిండియా బౌలింగ్ మరింత పేలవంగా మారుతుంది. ఈ నేపథ్యంలోబుమ్రాను మొత్తం ఐదు టెస్ట్‌ల్లో ఆడించే ఆలోచన టీమిండియా మేనేజ్‌మెంట్‌కు ఉందా. ఈ ప్రశ్నకు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ (సమాధానం చెప్పాడు. 'బుమ్రా ఎంత కీలక బౌలర్ అనేది మనందరికీ తెలుసు. అయితే అతడి వర్క్‌లోడ్‌ను కూడా మనం అర్థం చేసుకోవాలి. అతడి శరీరం ఎలా స్పందిస్తుందో చూడాలి. ముందుగా అనుకున్నట్టే బుమ్రా ఈ సిరీస్‌లో మూడు టెస్ట్ మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడించే ఆలోచన టీమిండియా మేనేజ్‌మెంట్‌కు



ఆడతాడు' అని గంభీర్ స్పష్టం చేశాడు.'బుమ్రా ఈ సిరీస్‌లో మిగిలి ఉన్న నాలుగు టెస్ట్‌ల్లో రెండు మాత్రమే ఆడతాడు. ఆ రెండు ఏవి అనేది మాత్రం ఇంకా డిసైడ్ కాలేదు. బుమ్రా లేకపోయినా టీమిండియా బౌలింగ్ ఎటాక్ మెరుగ్గానే ఉంది. వారికి తగినంత అనుభవం లేకపోవచ్చు. కానీ, వారి మీద మాకు నమ్మకం ఉంది. వారికి కూడా కాస్త సమయం ఇవ్వాలి. వారు కూడా కచ్చితంగా రాణించగలరు' అని గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# వన్నెతగ్గిన బంగారం.. ఒక్కరోజే రూ.1,470 దిగిన 10 గ్రాముల ధర

**హైదరాబాద్/న్యూఢిల్లీ,** : దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.1,470 దిగి లక్ష రూపాయల మార్కుకు దిగువన రూ.99,220 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) తులం విలువ కూడా రూ.1,350 దిగొచ్చి రూ.90,950 వద్ద నిలిచింది. కాగా, దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ తులం రేటు రూ.900 తగ్గి రూ.98, 900గా నమోదైనట్టు అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలియజేసింది. ఉద్రిక్తతలు తగ్గడంతో.. పశ్చిమాసియానేగాక, యావత్తు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం వల్లే గోల్డ్ మార్కెట్‌లో ఈ రివర్స్ ట్రెండ్ అని నిపుణులు తాజా మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు. గతకొద్ది రోజులుగా ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. పరస్పర దాడులతో బీభత్సం సృష్టించాయి. ఈ ఘర్షణల్లోకి అమెరికా కూడా ప్రవేశించడంతో పరిస్థితులు మరింతగా దిగజారాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లలో వాటిల్లుతున్న నష్టాలను అధిగమించడానికి మదుపరులు సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారం వైపునకు అడుగులు వేస్తూ వచ్చారు. అయితే ఇరాన్-ఇజ్రాయెల్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయన్న వార్తలు.. ఇన్వెస్టర్ల చూపును మళ్లీ ఈక్విటీల వైపునకు మరల్చాయి. ఈ నేపథ్యంలోనే బంగారం ధరల తగ్గుదల అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వెలవెల బోతున్న వెండిమార్కెట్‌లో



బంగారం ధరలతో పాటు వెండి ధరలూ క్షీణిస్తున్నాయి. న్యూఢిల్లీలో కిలో రేటు ఈ ఒక్కరోజే రూ.1,000 పతనమైంది. దీంతో రూ.1,04,200 వద్ద స్థిరపడింది. సాధారణ కొనుగోలుదారులతోపాటు నాణేల తయారీదారులు, వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ తగ్గిందని.. అందుకే వెండి ధరలు క్రమేణా దిగొస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, ఈ నెలలోనే వెండి కిలో ధర మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ హై రికార్డును సృష్టిస్తూ రూ.1,08, 100గా వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ నమోదైన సంగతి విదితమే. అయితే గడిచిన రెండు వారాల్లో కిలో రేటు దాదాపు రూ.4వేలదాకా పడిపోయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర దేశీయంగా గరిష్ఠంగా రూ.1,01,600 పలికిన సంగతీ విదితమే.గ్లోబల్ మార్కెట్‌లో. .అంతర్జాతీయ మార్కెట్‌లోనూ గోల్డ్, సిల్వర్ రేట్లు క్రమేణా క్షీణిస్తున్నాయి. ఔన్స్ గోల్డ్ ధర 46.05 డాలర్లు లేదా 1.37 శాతం పడిపోయి 3,323.05 డాలర్లకు పరిమితమైంది. అమెరికా రిజర్వ్ బ్యాంకైన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యవిధానాన్ని ఇన్వెస్టర్లు దగ్గరగా గమనిస్తున్నారని, ఈ క్రమంలోనే గోల్డ్ మార్కెట్ రివర్స్ గేర్ తీసుకుందన్న అంచనాలు వినిపిస్తున్నాయిప్పుడు. వడ్డీరేట్లను తగ్గించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎప్పట్నుంచో చెప్తున్నప్పటికీ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమీ పావెల్ ససేమిరా అంటున్నారు. వడ్డీరేట్ల కోతలపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని తాజా గా మరోసారి స్పష్టం చేశారు. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధరల క్షీణతకు దారితీసింది. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులపై వేచిచూసే ధోరణినే అవలంబిస్తున్నామన్నారు. సాధారణంగా ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు మార్కెట్‌లో పెరుగుతాయి. అలాగే వడ్డీరేట్లు పెరిగితే గోల్డ్ ప్రైస్ తగ్గుతుంది.

# భారత్ 13-0 మంగోలియా అమ్మాయిల రికార్డు విజయం

**ఏఎఫ్‌సీ ఏషియన్ కప్**

**చియాంగ్ మాయి:** ప్రతిష్టాత్మక మహిళల ఏఎఫ్‌సీ ఏషియన్ కప్‌లో భారత్ అదిరిపోయే బోణీ కొట్టింది. మంగళవారం 700వ వార్షికోత్సవం జరుపుకున్న చారిత్రక చియాంగ్ మాయి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 13-0 తేడాతో ఆతిథ్య మంగోలియాపై రికార్డు విజయం సాధించింది. ఆది నుంచే తమదైన జోరు కనబరిచిన భారత అమ్మాయిలు.. మంగోలియాను చిత్తుగా ఓడించారు మ్యాచ్ మొదలైనప్పటి నుంచి బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకున్న టీమ్‌ఇండియా.. మంగోలియా డిఫెన్స్‌ను కకావికలు చేసింది. యువ ట్కస్టైకర్ ప్యారీ ఐదు గోల్స్‌తో భారత భారీ విజయంలో



కీలకమైంది. తెలంగాణకు చెందిన గుగులోతు సౌమ్య రెండు గోల్స్ చేయడంతో పాటు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ప్రియదర్శిని మరో రెండు గోల్స్ చేయగా, సంగీత, రింపా హల్దార్,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తప్పుకుందా... తప్పించారా



శ్రీలీల అంటేనే టాలీవుడ్ మోస్ట్ బిజీయెస్ట్ హీరోయిన్. మహేశ్ బాబు తో 'గుంటూరు కారం' మూవీ చేసిన తర్వాత బ్యూటీ రేంజ్ మారిపోయింది. పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా మారిపోయింది. హిట్లు ఫ్లాపులతో సంబంధం లేకుండా దూకుడు చూపిస్తోంది. ప్రెజెంట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' చేస్తున్న ధమకా పిల్ల చేతిలో రెండు హిందీ సినిమాలు, ఒక తమిళ్ మూవీ ఉన్నాయి. ఇక రవితేజతో చేస్తున్న 'మాస్ జాతర' త్వరలో విడుదల కానున్న తరుణంలో బ్యూటీ గురించి ఓ షాకింగ్ న్యూస్ వైరల్ గా మారింది.అక్కినేని కుర్రాడు అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'లెనిన్'. పరువు హత్యల నేపథ్యంలో ఈ మూవీ వస్తోంది. ఆ మధ్య రిలీజైన గ్లింప్స్ లో అఖిల్కి జోడిగా శ్రీలీల కనిపించింది. అయితే ఇప్పుడు ఈ మూవీ నుంచి శ్రీలీల తప్పుకుందన్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. విజ్జిపాపకు బదులు మరో హీరోయిన్ కోసం మేకర్స్ సెర్చ్ చేస్తున్నారట. అయితే ఈ సినిమా నుంచి శ్రీలీల బయటకు రావడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి.వరుస సినిమాల వల్లే శ్రీలీల డేట్స్ సర్దుబాటు చేయడం లేదని... అందుకే 'లెనిన్' నుంచి బయటకు వచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే శ్రీలీల కోసం పలుమార్లు షూటింగ్ ను వాయిదా వేసుకున్నారట మేకర్స్. అయితే శ్రీలీల మాత్రం మరికొంత సమయం కావాలని అడిగినట్లు ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. దీంతో ఆమె కోసం వెయిట్ చేయడం కంటే... మరో హీరోయిన్ ను తీసుకుంటే బెటర్ అని భావిస్తున్నారట మేకర్స్. ఇదిలా ఉండగానే.. ఈ సినిమా నుంచి తప్పుకోవడానికి శ్రీలీల తల్లి కూడా ఒక కారణమంటున్నారు గాసిప్ రాయుళు ..మాములుగానే అమ్మకుట్టి అయిన శ్రీలీల... తల్లి చెప్పినట్లు చేస్తుందని నిర్మాతలు చెవులు కొరుక్కుంటున్నారట. తల్లి చెప్పడం వల్లే తెలుగు సినిమాలను కాదని... బాలీవుడ్ మూవీస్ కు డేట్స్ ఇస్తోందని చెప్పుకుంటున్నారు. కేవలం తల్లి చెప్పడం వల్లే శ్రీలీల డేట్స్ ఇవ్వడం లేదని... అందుకే 'లెనిన్'లో మరో హీరోయిన్ ను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలో లవర్ బాయ్ గా గుర్తింపు తెచ్చుకున్న తరుణ్ కూడా తల్లి చెప్పినట్లు చేసి కెరీర్ కు ఎండ్ కార్డ్ వేసుకున్నాడని... ఇప్పుడు శ్రీలీల కూడా అదే తప్పు చేస్తోందని పలువురు అభిప్రాయపడు తున్నారు. చూడాలి మరి... ఈ న్యూస్ పై శ్రీలీల ఎలా రియాక్ట్ అవుతుందో!

# రూ.100 కోట్ల క్లబ్‌లో శేఖర్ కమ్ముల 'కుబేర'




విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఇప్పటికే రూ.80 కోట్లు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించగా.. ఏషియన్ అధినేత సునీల్ నారంగ్ ఈ సినిమాను నిర్మించాడు. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్ల మార్క్ దాటిన ఈ చిత్రం 5 రోజుల్లో రూ.100 కోట్ల మార్క్‌ను అందుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉన్న లక్షల కోట్ల ఖరీదు చేసే ఆయిల్ నిక్షేపాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజ్(జిమ్ సర్ఫ్) కన్ను పడుతుంది. ప్రభుత్వాన్ని కొని అయినా సరే.. ఆ అయిల్ నిక్షేపాన్ని సొంతం చేసుకోవాలని ప్రయాత్నాలు మొదలుపెడతాడు నీరజ్. ప్రభుత్వ పెద్దలను లక్ష కోట్లు ఎర వేయడంతో.. వాళ్లు నీరజ్‌కు సముద్రాన్ని రాసిస్తారు. ఆ లక్షకోట్ల నల్ల ధనం ప్రభుత్వ పెద్దలకు చేరాలంటే ముందు అది వైట్ మనీగా మారాలి. అలా మార్చగల ఒకేఒక్క వ్యక్తి సీబీఐ ఆఫీసర్ దీపక్(అక్కినేని నాగార్జున). కొందరి కుట్రల వల్ల అన్యాయంగా జైలు శిక్ష అనుభవిస్తున్న దీపక్‌ను ఈ విషయంలో సాయం కోరతాడు నీరజ్. జైలు నుంచి విడిపించడమే కాక, కావాల్సినంత డబ్బు కూడా ఇస్తామనడంతో.. స్వతహాగా నిజాయితీ పరుడైన దీపక్.. కుటుంబం కోసం నీరజ్‌తో తప్పక చేయి కలుపుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో నాలుగు బినామీ ఖాతాలలో లక్ష కోట్లు బదిలీ చేయాలని ప్లాన్ చేస్తారు. దాని కోసం నలుగురు బెగ్గర్లను సెలక్ట్ చేస్తారు. వారిలో దేవ(ధనుష్) ఒకడు. మరి దీపక్ ప్లాన్ వర్కవుట్ అయిందా? అసలు ఈ కథలో దేవా పాత్ర ఏంటి? దేవాకూ, దీపక్‌కూ మధ్య సంబంధం ఏంటి? పారిశ్రామిక వేత్త నీరజ్ ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# దిల్ రాజు జీవితాన్ని మార్చేసిన త్రివిక్రమ్.. ఆ ఒక్క మాటతో నైజాంకి 'రాజు'



దిల్ రాజు .. తెలుగు సినీ ఇండస్ట్రీలో ఈ పేరు తెలియని వారుండరు. డిస్ట్రిబ్యూటర్‌గా 1997లో ప్రస్థానం ప్రారంభించి 2003లో 'దిల్' మూవీతో నిర్మాతగా మారిన ఆయన ఆ సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చేసుకున్నారు. నిర్మాతగా ఈ రెండు దశాబ్దాల్లో ఎన్నో మంచి చిత్రాలు నిర్మించి ఇండస్ట్రీలో అగ్ర నిర్మాతగా ఎదిగారాయన. బొమ్మరిల్లు, కొత్త బంగారు లోకం, బృందావనం, మిస్టర్ ఫర్‌ఫెక్ట్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, శతమానం భవతి, ఫిదా, ఎఫ్2, మహర్షి.. లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు.లి బీజేపీలో చేరనున్న మీనా.. ఇవిగో సాక్ష్యాలు, తమిళనాడులో గుసగుసలుట వైపు సినిమాలు నిర్మిస్తూనే మరోవైపు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్‌గా ప్రభుత్వంలోనూ కీలక పదవి దక్కించుకున్నారు. సినీ రంగానికి, ప్రభుత్వానికి మధ్యవర్తిగా ఉంటూ తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తున్నారు. సినీ ఇండస్ట్రీలో ఒక డిస్ట్రిబ్యూటర్‌గా మొదలుపెట్టి అగ్ర నిర్మాతగా ఎదిగిన దిల్ రాజు ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఇన్‌స్పిరేషన్ అని చెప్పొచ్చు. ఆయనపై ఎన్ని విమర్శలున్నా ఆయన విజయాన్ని మాత్రం అంగీకరించి తీరాల్సిందే. అయితే ఈ ఎదుగుదల ఆయనకు అంత ఈజీగా ఏమీ వచ్చేయలేదు. తొలినాళ్లలో ఆయన కూడా ఎన్నో కష్టాలు పడ్డారు. కానీ ఓ వ్యక్తి ఇచ్చిన మోటివేషన్‌తో తన ఆలోచన మార్చుకుని ఇండస్ట్రీలో దూసుకుపోయారు. దిల్ రాజుకు మోటివేషన్ ఇచ్చిన వ్యక్తి మరెవరో కాదు అందరూ గురూజీ అని పిలుచుకునే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ . అవును ఈ విషయాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు దిల్ రాజు.లి బోర్ కొట్టిన సెలబ్రెటీ జీవితం.. సన్యాసిగా మారిపోయిన హీరోయిన్2002లో 'అమృత' అనే సినిమా తెలుగు రైట్స్ తీసుకుని రిలీజ్ చేశాం. ఆ సినిమా డిజాస్టర్ అయింది. అప్పటివరకు నేను నైజాంలో ఎన్నో సినిమాలు డిస్ట్రిబ్యూట్ చేశాను. సంపాదించిన డబ్బులన్నీ పెట్టి ఆ సినిమా రైట్స్ తీసుకుని రిలీజ్ చేస్తే ఫస్ట్ డేనే డిజాస్టర్ అని తెలిసిపోయింది. అప్పట్లో నాతో గిరి పనిచేసేవాడు. డబ్బులన్నీ పోతున్నా యనుకుంటూ ఇద్దరం కలిసి దిగాలుగా ఉన్నాం. అప్పుడే త్రివిక్రమ్ గారిని కలిశాం. అప్పట్లో ఆయన రైటర్. మమ్మల్ని చూడగానే త్రివిక్రమ్.. ఏంటి నైజాం రాజుగారు మీరు అలా ఉంటే నచ్చట్లేదు అన్నారు. అందుకు గిరి మాట్లాడుతూ.. సినిమా పోయింది కదా అందుకే డిస్టర్బ్‌గా ఉన్నారని చెప్పాడు. అప్పుడు త్రివిక్రమ్ నాకో విషయం చెప్పారు.. 'సార్ బంతి ఎంత బలంగా కింది పడితే అంతే బలంగా పైకి లేస్తుంది. అది మీరు. ఒక్క సినిమా పోతే డల్ అవ్వడమేంటి. ఎక్కడో డిస్ట్రిబ్యూటర్‌గా మొదలుపెట్టిన మీరు ఇప్పుడు మంచి పొజిషన్లో ఉన్నారు. కమాన్' అన్నారు.

# 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తి.. శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు






ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు.భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు.శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకోచ్చారు.

# 2037 వరకు సినిమాలు.. 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' అంటూ రాబోతున్న హొంబాలే ఫిలింస్




కేజీఎఫ్, కేజీఎఫ్ 2, కాంతార, సలార్ వంటి ప్యాన్ ఇండియా బ్లాక్ బస్టర్లు తీసిన నిర్మాణ సంస్థ హొంబాలే ఫిలింస్ తాజాగా సంచలన విషయం ప్రకటించింది. ఇప్పటికే నటుడు ప్రభాస్‌తో మూడు ప్రాజెక్ట్‌లను ఒకే చేసుకున్న నిర్మాణ సంస్థ తాజాగా 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' అంటూ కొత్త ఫ్రాంచైజీని తీసుకురాబోతుంది. ఇందులో దాదాపు ఏడు సినిమాలు రాబోతుండగా.. ఒక్కో సినిమా రెండు ఏండ్ల గ్యాప్ తేడాతో 2037 వరకు 7 సినిమాలు రాబోతున్నాయి.' మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా మొదటి చిత్రం మహావతార్: నరసింహ 25 జూలై 2025న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. మహావతార్ : రఘునందన్ (2029)లో, మహావతార్ : ద్వారకాదీశ్ (2031)లో, మహావతార్ : గోకులానంద్ (2033)లో, మహావతార్ : కల్కి 1 (2035)లో మహావతార్ : కల్కి 2 (2037)లో విడుదల కాబోతున్నాయి. విష్ణుమూర్తి పది అవతారాలపై ఈ సినిమాలు రాబోతుండగా.. వీటిలో మొదటి సినిమా 'మహావతార్: నరసింహ' ఐదు భాషల్లో ఒకేసారి 25

# శ్రీకృష్ణ పాత్రతో రాజయోగం ఖాయం




శ్రీకృష్ణ పరమాత్మ పాత్రలో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు యన్టీఆం అభినయం అనితరసాధ్యంగా సాగింది. ఆయన నటవా రసులుగా జనం ముందు నిలచిన హరికృష్ణ బాలకృష్ణ కూడా శ్రీకృష్ణ పాత్రల్లో కనిపిం చారు. యన్టీఆర్ మూడో కూతురు భువనేశ్వరి సైతం 'మనుషుల్లో దేవుడు' చిత్రంలో ఓ పాటలో శ్రీకృష్ణునిగా కాసేపు కనిపించారు. ఇలా నందమూరి ఫ్యామిలీలో శ్రీకృష్ణ పాత్ర పోషించిన ఈ నలుగురికీ రాజయోగం పట్టిందని చెప్పవచ్చు. రాజకీయాల్లో యన్టీఆర్ సృష్టించిన చరిత్ర గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక హరికృష్ణ తండ్రి ప్రాతినిధ్యం వహించిన హిందూపురం ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తరువాత రాజ్యసభ సభ్యునిగానూ సాగారు. కొన్నాళ్ళు ఏపీ ట్రాన్స్ పోర్ట్ మినిస్టర్ గానూ పనిచేశారు హరికృష్ణ. ఇక బాలయ్య విషయానికి వస్తే తండ్రి ప్రాతినిధ్యం వహించిన అదే హిందూపురం నుండి ఆయన వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. భువనేశ్వరి ఇప్పటికే నాలుగ సార్లు ముఖ్యమంత్రి భార్య హోదాలో సాగుతు న్నారు. ఇలా ఎలా చూసినా నందమూరి ఫ్యామిలీలో శ్రీకృష్ణ పాత్ర పోషించిన వారికి రాజయోగం పట్టిందని చెప్పవచ్చు. జూనియర్ కు కూడా ఆ అదృష్టం కలగాలంటే ఆయన కూడా ఏదైనా సినిమాలో శ్రీకృష్ణునిగా కనిపిస్తే బాగుంటుం దని అభిమానుల అభిలాష !యన్టీఆర్ వారసుల కు కూడా...ప్రపంచలోనే అత్యధిక సార్లు ఒక పౌరాణిక పాత్రను పాతిక సార్లకు పైగా పోషించి మెప్పించిన రికార్డ్ నటరత్న యన్టీఆర్ సొంతం. ఆ పాత్ర శ్రీకృష్ణ భగవానునిదే అని వేరే చెప్పక్కర్లేదు. తండ్రి హ్యాట్రిక్ సాధించిన నియోజకవర్గం నుండి తనయుడు కూడా ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ అందు కున్న ఘనతను బాలకృష్ణ సొంతం చేసుకు న్నారు. ఇలా ఎటు చూసినా శ్రీకృష్ణ పాత్ర నందమూరి వంశానికి ఓ ఆశీర్వాదంగా భావిం చవచ్చు.మరి జూని యర్ ఎప్పుడో!జూనియర్ యన్టీఆర్ కూడా తన తండ్రి హరికృష్ణ లాగే తొలి చిత్రం 'బ్రహ్మర్షి విశ్వామిత్ర'లోనే పౌరాణిక పాత్రలో తళుక్కుమన్నారు. జూనియర్ సోలోగా నటించిన మొదటి సినిమా 'రామా యణం' కూడా పౌరాణికమే కావడం విశేషం!. ఇక ఆయన తొలి నటవారసునిగా ఎంట్రీ ఇచ్చిన హరికృష్ణ మొట్టమొదట తెరపై కనిపించిందే శ్రీకృష్ణ పాత్రలో.ఆ సినిమా 1967లో విడుదలైన 'శ్రీకృష్ణావతారం'. అందులో బాలకృష్ణునిగానే హరికృష్ణ తొలిసారి తెరపై తళుక్కుమన్నారు. సోలో హీరోగా ఎంట్రీ చూశాక నాలుగో చిత్రం 'మంగమ్మగారి మనవడు'తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు.. అందులో ఓ పాటలో ఆయన శ్రీకృష్ణునిగా కనిపించి అలరించారు. అదీ విశేషం. ఆ తరువాత మరికొన్ని సినిమాల్లోనూ బాలయ్య శ్రీకృష్ణ పాత్రలో నటించి ఆకట్టుకున్నారు. నుండి తనయుడు కూడా ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ అందు కున్న ఘనతను బాలకృష్ణ సొంతం చేసుకు న్నారు. ఇలా ఎటు చూసినా శ్రీకృష్ణ పాత్ర నందమూరి వంశానికి ఓ ఆశీర్వాదంగా భావిం చవచ్చు.మరి జూని యర్ ఎప్పుడో!జూనియర్ యన్టీఆర్ కూడా తన తండ్రి హరికృష్ణ లాగే తొలి చిత్రం 'బ్రహ్మర్షి విశ్వామిత్ర'లోనే పౌరాణిక పాత్రలో తళు క్కుమన్నారు. జూనియర్ సోలోగా నటించిన మొదటి సినిమా 'రామా యణం' కూడా పౌరాణికమే కావడం విశేషం!. ఆ తరువాత జూనియర్ పౌరాణిక గెటప్ అన్నది 'యమదొంగ'లో యంగ్ యమగా నటించి ఆకట్టుకున్నారు. యంగ్ టైగర్ హీరోగా ఎంట్రీ ఇచ్చి 24 ఏళ్ళవుతోంది. ఇప్పటి దాకా శ్రీకృష్ణ పాత్రలో ఆయన కనిపించలేదు. అలాంటి ఛాన్స్ 'బృందావనం'లో వచ్చినా, అందులో సోషల్ అప్పియరెన్స్ ఇచ్చారే తప్ప మైథలాజికల్ టచ్ తో సాగలేదు. పైగా యన్టీఆర్ తల్లి శాలిని శ్రీకృష్ణుని భక్తురాలు. ఈ మధ్యే యన్టీఆర్ తన కుటుంబంతో కలసి ఉడుపిలో శ్రీకృష్ణ స్వామి దర్శనం కూడా చేసుకున్నారు. ఇంతగా శ్రీకృష్ణునితో అనుబంధం ఉన్నా- ఎందువల్ల యన్టీఆర్ ఇప్పటి దాకా ఆ పాత్రను పోషించ లేదో అభిమానులకు అంతు పట్టకుండా ఉంది. టాలీవుడ్ లోనే కాదు ఇంటర్నేషనల్ స్టార్ గా ఎదిగిన ఈ సమయంలో యంగ్ టైగర్ తప్పకుండా శ్రీకృష్ణ పాత్ర ధరించి తీరాలని ఫ్యాన్స్ అభిలాష. అదే జరిగితే యంగ్ టైగర్ కు ఇక తిరుగు ఉండదనీ వారు భావిస్తున్నారు. మరి అభిమానుల కోరికను పరిగణనలోకి తీసుకొని యన్టీఆర్ ఏ సినిమాలోనైనా శ్రీకృష్ణ పాత్ర పోషిస్తారేమో చూద్దాం.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861